కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 03, నవంబర్ 2026 16 పేజీలు

భావితరాలకు చరిత్రను అందించాలి.. వారసత్వ సంపదను కాపాడాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపు



16లో



వాహనాల స్కామ్‌పై బిఎన్ఎస్

ఉచ్చు..

- ఆ 13 మంది అధికారులపై క్రిమినల్ కేసులకు సిఫార్సు?
- రంగంలోకి విజిలెన్స్ బృందాలు..
- రికార్డుల జప్తుతో ప్రకంపనలు!
- నకిలీ ఇంధన బిల్లులు,
- స్క్రాప్ విక్రయాలపై ఫోర్జరీ సెక్షన్లు..
- మున్సిపల్ చట్టం కింద రికవరీ?
- బదిలీలైనా వదలని సర్కారు..
- తెరవెనుక పెద్దల గుండెల్లో రైళ్లు!



వాహనాల లెక్కలు తేలేదెప్పుడు?

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పెను సంచలనం సృష్టించిన వాహనాల కొనుగోళ్లు, తుక్కు (స్క్రాప్) విక్రయాల అక్రమాలపై విజిలెన్స్ విచారణ అత్యంత వేగంగా పుంజుకుంది. బాధ్యులైన 13 మంది అధికారులపై పురపాలక శాఖ అధికారికంగా విచారణ కు ఆదేశించిన తరుణంలో.. తాజా క్షేత్రస్థాయి పరిణామాలు కార్పొరేషన్ వర్గాల్లో పెను వణుకు పుట్టిస్తున్నాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగి అక్రమాలకు సంబంధించిన కీలక ఫైళ్లను, వాహన లాగ్‌బుక్కులను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పైకి కేవలం "అధికారుల నిర్లక్ష్యం" లాగా కనిపిస్తున్న ఈ వ్యవహారంలో.. లోతుగా పరిశీలిస్తే ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టేందుకు ఒక పక్కా వ్యూహం నడిచినట్లు సాంకేతిక ఆధారాలు లభ్యమవుతున్నాయి.



2లో



లక్షలు ఖర్చు చేసినా కొద్ది నెలలకే అధ్వానంగా సీసీ రోడ్లు

రూ.20 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మాణం

రోడ్డు మీద రోడ్డు వేసినా మారని దుస్థితి

అధికారుల పర్యవేక్షణ ఏదీ?.. గుత్తేదారుల ఇష్టారాజ్యం!

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నా క్షేత్రస్థాయిలో పనుల నాణ్యత మాత్రం ప్రశ్నార్థకంగా మారుతోంది. కాంట్రాక్టర్లు చేసే పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు మీర్జంపేట గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్ల పరిస్థితి అద్దం పడుతోంది. నిర్మాణం పూర్తయి కనీసం కొన్ని నెలలు కూడా గడవకముందే రోడ్డు పైపొర దెబ్బతిని కంకర బయటకు తేలడం పనుల నాణ్యతపై అనుమానాలకు తావిస్తోంది. ప్రజల సౌకర్యార్థం నిర్మించిన రహదారులు కొద్దికాలానికే దెబ్బతింటుండటంతో ప్రజాధనం సద్వినియోగమవుతోందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

2లో

కంకర తేలింది.. నాణ్యత డొల్ల..



2లో


పర్మిట్ రూములా...?

పర్మిషన్ ఉన్న బార్లా?

కరీంనగర్‌లో విచ్చలవిడి మద్యం విక్రయాలు

అధికారుల పర్యవేక్షణ కరువు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : కరీంనగర్ పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా వైన్స్ షాపులకు అనుబంధంగా నడుస్తున్న పర్మిట్ రూముల నిర్వహణ తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పర్మిట్ రూముల పేరుతో ఇవి క్రమంగా బార్లను మరిపిస్తూ, నిబంధనలను నడిరోడ్డుపై తూచ్ అంటున్నాయి.



2లో

ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

కంకర తేలింది.. నాణ్యత డొల్ల!

లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా కొద్ది నెలలకే అధ్వానంగా సీసీ రోడ్లు

రూ.20 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మాణం

రోడ్డు మీద రోడ్డు వేసినా మారని దుస్థితి

అధికారుల పర్యవేక్షణ ఏదీ?.. గుత్తేదారుల ఇష్టారాజ్యం!

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నా క్షేత్రస్థాయిలో పనుల నాణ్యత మాత్రం ప్రశ్నార్థకంగా మారుతోంది. కాంట్రాక్టర్లు చేసే పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు మీర్జంపేట గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్ల పరిస్థితి అద్దం పడుతోంది. నిర్మాణం పూర్తయి కనీసం కొన్ని నెలలు కూడా గడవకముందే రోడ్డు పైపొర దెబ్బతిని కంకర బయటకు తేలడం పనుల నాణ్యతపై అనుమానాలకు తావిస్తోంది. ప్రజల సౌకర్యార్థం నిర్మించిన రహదారులు కొద్దికాలానికే దెబ్బతింటుండటంతో ప్రజాధనం సద్వినియోగమవుతోందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రూ.20 లక్షలతో రోడ్డు.. కొద్ది నెలలకే కంకర తేలుడు!

మీర్జంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి గౌడ కమ్యూనిటీ హాల్ వరకు డీఎంఎఫ్‌టీ నిధులు రూ.20 లక్షలు వెచ్చించి మురుగు కాల్వతో పాటు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అయితే పనులు పూర్తయిన కొద్ది నెలలకే రోడ్డు పైపొర దెబ్బతిని కంకర బయటకు కనిపిస్తోంది. నిర్మాణ సమయంలో ఇసుక, కంకర, సిమెంట్ మిశ్రమాన్ని నిబంధనల ప్రకారం కలపలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే రోడ్డు ఈ పరిస్థితికి చేరిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన రహదారి కొద్దికాలానికే దెబ్బతినడం అధికారుల పర్యవేక్షణ తీరును ప్రశ్నిస్తోంది.

రోడ్డుపై రోడ్డు.. అయినా అదే దుస్థితి!

గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నుంచి పాత గ్రామ పంచాయతీ వరకు గతంలోనే సీసీ రోడ్డు నిర్మించారు. అయితే ఉన్న రోడ్డుపైనే మళ్లీ రూ.20 లక్షల నిధులతో మరో సీసీ రోడ్డు నిర్మించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అయినప్పటికీ కొత్తగా వేసిన రోడ్డు సైతం నాణ్యత లోపించి కంకర తేలడంతో అసలు పనులు ఏ మేరకు ప్రమాణాలకు అనుగుణంగా జరిగాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పాత రోడ్డుపై కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఏమిటి? పనుల ఎంపికలో ప్రాధాన్యతలు ఎలా





నిర్ణయించారు? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరోవైపు నిర్మాణం పూర్తయిన కొద్ది కాలానికే రోడ్డు దెబ్బతినడంతో ప్రజాధనం వృథా అవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పర్యవేక్షణ ఏదీ.. బాధ్యత ఎవరిది?

ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంటుంది. పనులు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యే వరకు నిర్మాణ సామగ్రి నాణ్యత, మిశ్రమ నిష్పత్తి, రోడ్డు మందం తదితర అంశాలను పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కానీ మీర్జంపేటలో చేపట్టిన సీసీ రోడ్డు పనుల విషయంలో పర్యవేక్షణ లోపించిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడంతోనే గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. నిర్మాణం పూర్తయిన కొద్దికాలానికే రోడ్డు దెబ్బతినడం వెనుక కారణాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది.

ప్రజలకు తప్పని ఇక్కట్లు..

రోడ్డుపై కంకర బయటకు తేలడంతో అటుగా రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాల కోసం నిర్మించిన రహదారులే వారికి ఇబ్బందులు కలిగిస్తుం డటంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. నాణ్యతా పరీక్షలు నిర్వహించి లోపాలు నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైతే గుత్తేదారుతోనే నాణ్యతతో కూడిన మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనంతో చేపట్టే పనులు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని కోరుతున్నారు.

పర్మిట్ రూములా...? పర్మిషన్ ఉన్న బార్లా?

కరీంనగర్‌లో విచ్చలవిడి మద్యం విక్రయాలు

అధికారుల పర్యవేక్షణ కరువు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : కరీంనగర్ పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా వైన్స్ షాపులకు అనుబంధంగా నడుస్తున్న పర్మిట్ రూముల నిర్వహణ తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పర్మిట్ రూముల పేరుతో ఇవి క్రమంగా బార్లను మరిపిస్తూ, నిబంధనలను నడిరోడ్డుపై తూచ్ అంటున్నాయి.

బార్లను తలపిస్తున్న పర్మిట్ రూములు....

పర్మిషన్ తీసుకుని నడిపిస్తున్న బార్లను మించి పర్మిట్ రూములలో వ్యాపారం నడుస్తుందని వ్యాపార వర్గాల అంచన వేస్తున్నాయి. వైన్స్ ను ఆనుకొని పరిమితికి మించిన విస్తీర్ణంలో సెట్టింగ్ ఏర్పాటు చేసి విచ్చలవిడి వ్యాపారని నిర్వహిస్తున్నాయి. అనుమతించిన వేళలకు మించి మద్యం విక్రయాలు సాగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు కనీసం పట్టించు కోకపోవడంపై ప్రజా సంఘాలు, స్థానికుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పర్మిట్ రూములపై ఎక్సైజ్ శాఖ తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణా లోపం:....

వైన్స్ షాపులకు అనుమతులిచ్చే సమయంలో ఎక్సైజ్ శాఖ విధించే నిబంధనలు క్షేత్రస్థాయిలో ఏమాత్రం అమలవుతుండటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పర్మిట్ రూముల పేరుతో బార్ల తరహాలో కార్యకలాపాలు సాగిస్తున్నారా? నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా మద్యం విక్రయాలు జరుపుతున్నారా? అనే అంశాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ప్రజారోగ్యం, యువత భవిష్యత్తే ముఖ్యం:....

కేవలం ప్రభుత్వ ఆదాయమే పరమావధిగా చూడకుండా, ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని అభ్యుదయవాదులు కోరుతున్నారు. పర్మిట్ రూముల నిర్వహణలో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైన్స్ యజమానులతో పాటు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. స్థానిక ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వైన్స్ పర్మిట్ రూములపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి.

ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

ఎన్గల్ గ్రామంలో విషాదం

చందుర్తి : ప్రభాతవార్త చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన గొరై సాత్విక (19) అనే యువతి సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. స్వాతిక వేములవాడ పట్టణంలో డిగ్రీ పూర్తి చేసి కరీంనగర్ లో బ్యూటిషన్ శిక్షణ పొందుతున్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. కరీంనగర్ లో ఉంటున్న సాత్విక ప్రేమ వ్యవహారం లో పడి మోసపోయి వేములవాడ పట్టణంలో బంధువుల ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. కూతురు మృతితో తండ్రి లక్ష్మి రాజం. తల్లి మంజుల రోదనలు మిన్నంటాయి. తల్లి మంజుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



వాహనాల స్కామ్‌పై బిఎన్ఎస్ ఉచ్చు

ఆ 13 మంది అధికారులపై క్రిమినల్ కేసులకు సిఫార్సు?

రంగంలోకి విజిలెన్స్ బృందాలు.. రికార్డుల జప్తుతో ప్రకంపనలు!

నకిలీ ఇంధన బిల్లులు, స్క్రాప్ విక్రయాలపై ఫోర్జరీ సెక్షన్లు..

మున్సిపల్ చట్టం కింద రికవరీ?

బదిలీలైనా వదలని సర్కారు.. తెరవెనుక పెద్దల గుండెల్లో రైళ్లు!

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పెను సంచలనం సృష్టించిన వాహనాల కొనుగోళ్లు, తుక్కు (స్క్రాప్) విక్రయాల అక్రమాలపై విజిలెన్స్ విచారణ అత్యంత వేగంగా పుంజుకుంది. బాధ్యులైన 13 మంది అధికారులపై పురపాలక శాఖ అధికారికంగా విచారణ కు ఆదేశించిన తరుణంలో.. తాజా క్షేత్రస్థాయి పరిణామాలు కార్పొరేషన్ వర్గాల్లో పెను వణుకు పుట్టిస్తున్నాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగి అక్రమాలకు సంబంధించిన కీలక ఫైళ్లను, వాహన లాగ్‌బుక్కులను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పైకి కేవలం "అధికారుల నిర్లక్ష్యం" లాగా కనిపిస్తున్న ఈ వ్యవహారంలో.. లోతుగా పరిశీలిస్తే ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టేందుకు ఒక పక్కా వ్యూహం నడిచినట్లు సాంకేతిక ఆధారాలు లభ్యమవుతున్నాయి.

రికార్డుల మాయం.. కావాలనే వ్యూహాత్మక అలసత్వం?

ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ మరియు అకౌంట్స్ విభాగాలకు చెందిన సదరు 13 మంది అధికారులు వాహనాల నిర్వహణ, రికార్డుల నమోదులో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. ఏ వాహనం ఎప్పుడు కొనుగోలు చేశారు? వాటి ఇంధన ఖర్చులు ఎం? అనే ప్రాథమిక వివరాలను కూడా నమోదు చేయకుండా గాలికొదిలేశారు. రికార్డులు సరిగ్గా ఉంటే తప్పులు దొరికిపోతాయనే ఉద్దేశంతోనే ఈ విధమైన "వ్యూహాత్మక నిర్లక్ష్యం" వహించారనే ఆరోపణలు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఈ అక్రమాల్లో భాగస్వామ్యముండి, ఇటీవలి కాలంలో ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన అధికారులను సైతం విజిలెన్స్ వదలడం లేదు. విచారణ నుంచి తప్పించు కోవడానికి కావాలనే అధికారిక రికార్డులను మాయం చేయడానికి (సాక్ష్యా లను నాశనం చేయడం) ప్రయత్నించినట్లు సమాచారం.

తుక్కు (స్క్రాప్) విక్రయాల వెనుక అధికార పక్షం పెద్దలు?

తాజా విచారణలో అత్యంత కీలకమైన అంశం స్క్రాప్ విక్రయాలు. చిన్నపాటి మరమ్మతులతో బాగుపడే వాహనాలను సైతం పనికిరానివిగా ముద్ర వేసి, గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరలకే విక్రయించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్లు పిలవకుండానే ఈ తుక్కు విక్రయాల ద్వారా లక్షల రూపాయలు చేతులు మారాయని, ఈ సొమ్ము వెనుక స్థానిక రాజకీయ పెద్దల ఒత్తిళ్లు, అండదండలు ఉన్నట్లు విజిలెన్స్ విచారణలో ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. తిరగని వాహనాలకు కూడా తిరిగినట్లు చూపి, నకిలీ బిల్లులు సృష్టించి మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించారు.

కఠిన చట్టాల పరిధిలోకి అధికారులు జైలు శిక్ష, రికవరీలకు సిఫార్సు?

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణలో అక్రమాలు రుజువైతే, సదరు 13 మంది అధికారులపై భారతీయ న్యాయ సంహిత మరియు అవినీతి నిరోధక చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగి హోదాలో ఉండి నమ్మకద్రోహానికి పాల్పడినందుకు సెక్షన్ 316 బీ ఎన్ ఎస్ (గతంలో ఐ పి సి 409), మరియు ప్రభుత్వ ఆస్తులను అక్రమంగా సొంత ప్రయోజనాలకు వాడుకున్నందుకు సెక్షన్ 314 బీ ఎన్ ఎస్ (గతంలో ఐ పి సి 403) కింద కఠిన చర్యలు తీసుకోనున్నారు. వీటిలో నేరం రుజువైతే గరిష్టంగా పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. మరోవైపు, తప్పుడు లాగ్‌బుక్‌లు, నకిలీ ఇంధన బిల్లులు సృష్టించినందుకు ఫోర్జరీకి సంబంధించిన సెక్షన్ 336 ,340 బీ ఎన్ ఎస్ (గతంలో ఐ పి సి 467, 468, 471), మరియు సాక్ష్యాలను నాశనం చేయడానికి రికార్డులను మాయం చేసినందుకు సెక్షన్ 226 బీ ఎన్ ఎస్ (గతంలో ఐ పి సి 201) కింద కేసులు నమోదు కానున్నాయి. అధికారులు తమ అధికార దుర్వినియోగానికి పాల్పడి అక్రమ లబ్ధి పొందినందున అవినీతి నిరోధక చట్టం, 1988 లోని సెక్షన్ 13(1)(j) కింద ఏసీబీ విచారణకు కూడా సిఫార్సు చేసే యోచనలో విజిలెన్స్ ఉంది. అంతేకాకుండా, తెలంగాణ మున్సిపల్ చట్టం, 2019 లోని సెక్షన్ 61 62 ప్రకారం మున్సిపల్ నిధులకు నష్టం చేకూర్చిన అధికారుల నుండి ఆ నష్టాన్ని "సర్‌ఛార్జ్" రూపంలో వారి జీతాలు లేదా ఆస్తుల నుండి రికవరీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. విచారణ ముమ్మరం కావడంతో ఈ వారంలోనే సదరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడటం ఖాయంగా కనిపిస్తోంది.



నెత్తురోడుతున్న జాతీయ రహదారి..?

మృత్యువును మోసుకొస్తున్న వాహనాలు

వరుస ప్రమాదాలతో వణుకుతున్న ప్రయాణికులు..

పూడూరు శివారులో మృత్యుఘంటికలు

రోడ్డు వెడల్పు ఏదీ..? హెచ్చరిక బోర్డులు ఏవీ..?

ఇద్దరు యువకులు, కారు డ్రైవర్ మృతి..

ప్రమాదాలు జరుగుతున్నా స్పందించని అధికార యంత్రాంగం..!



కొడిమ్యాల, ప్రభాతవార్త: ప్రయాణం అంటేనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రహదారిపై ప్రయాణిస్తే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకుంటామన్న నమ్మకం లేకుండా పోతోంది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే జగిత్యాల–కరీంనగర్ ప్రధాన రహదారి ప్రస్తుతం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ముఖ్యంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ శివారులో కరీంనగర్–జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారి (ఎన్ హెచ్563)పై వరుసగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు స్థానికులను, ప్రయాణికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వరుస ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రహదారి వెడల్పు సరిపోకపోవడం, ప్రమాద సూచిక బోర్డులు లేకపోవడం, వాహనాల వేగ నియంత్రణకు తగిన చర్యలు లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి...

వరుస ప్రమాదాలు.. బలవుతున్న ప్రాణాలు..

పూడూరు గ్రామ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదాలు రహదారి భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. గతంలో ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో తండ్రీకొడుకులు గాయపడ్డారు. మరో ఘటనలో కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనం ముగించుకుని కరీంనగర్‌కు తిరిగి వెళ్తున్న ముగ్గురు యువకుల ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృత్యువాత పడగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. తాజాగా కంటైనర్ లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో కరీంనగర్‌కు చెందిన హరీష్ మొట్టవాని (52) మృతి చెందగా, ఆయన భార్య రియా గాయాలపాలయ్యారు.

కంటైనర్ లారీ ఢీకొని మరో ప్రాణం....

ఆదివారం ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో పూడూరు గ్రామ శివారులో కరీంనగర్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న టాటా నెక్సాన్ కారును ఎదురుగా కరీంనగర్ వైపు నుంచి వస్తున్న కంటైనర్ లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న హరీష్ మొట్టవానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కరీంనగర్‌లోని రెనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన భార్య రియాకు గాయాల య్యాయి. లారీ డ్రైవర్ అతివేగం, అజాగ్రత్త కారణంగా ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఈ ఘటనపై కొడిమ్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు...

ఆర్టీసీ బస్సు ఢీకొని తండ్రీకొడుకులకు గాయాలు..

పూడూరు బస్టాండ్ ఆవరణలో జగిత్యాల నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో మధ్యప్రదేశ్‌కు చెందిన హీరాలాల్, ఆయన నాలుగేళ్ల కుమారుడు సంస్కార్ గాయపడ్డారు. రోడ్డు దాటుతున్న సమయంలో బస్సు ఢీకొనడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయి రక్తగాయాలపాలయ్యారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు...

కొండగట్టు దర్శనం ముగించుకుని వస్తూ: ఇద్దరి మృత్యువాత..

కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనం ముగించుకుని స్వగ్రామమైన కరీంనగర్‌కు ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణమైన ముగ్గురు యువకులు పూడూరు రామాలయం సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. దేవుడి దర్శనం చేసుకుని సంతోషంగా ఇంటికి తిరిగి వెళ్తున్న యువకుల ప్రయాణం అర్ధాంతరంగా ముగియడంతో వారి కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంది...

హెచ్చరిక బోర్డులు లేవు.. రహదారి వెడల్పు లేదు..!..

ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతంలో వాహనదారులను అప్రమత్తం చేసే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ అవి కనిపించడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి ఇరువైపులా తగినంత వెడల్పు లేకపోవడం, ఎదురెదురుగా భారీ వాహనాలు వచ్చినప్పుడు తప్పించుకునేందుకు అవకాశం తక్కువగా ఉండటం ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేయడం కంటే ముందుగానే నివారణ చర్యలు చేపడితే ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నివారించవచ్చని ప్రజలు అంటున్నారు...

అధికారుల నిర్లక్ష్యమా.. పాలకుల పట్టింపులేమా..?

పూడూరు ప్రాంతంలో జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి పై వరుసగా ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు గాలిలో కలుస్తున్నా సంబంధిత శాఖల అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. రహదారి భద్రతపై సమీక్షలు, ప్రమాదాల నివారణకు చర్యలు కాగితాలకే పరిమితమవుతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూడూరు శివారులో ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ కేసులు నమోదు చేయడం, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడం వరకే వ్యవహారం పరిమితమవుతోందని, ప్రమాదాలకు దారితీస్తున్న మౌలిక సమస్యలను పరిష్కరించడంలో మాత్రం చొరవ కనిపించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు...

రోడ్డు విస్తరణ ఎప్పుడో..? ప్రాణాలకు భరోసా ఎప్పుడో..?..

జగిత్యాల–కరీంనగర్ ప్రధాన రహదారిపై నిత్యం వందలాది వాహనాలు, ఆర్టీసీ బస్సులు, భారీ లారీలు రాకపోకలు సాగిస్తుంటాయి. కొండగట్టు, జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ మార్గం ఎంతో కీలకం. అలాంటి ప్రధాన రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూడూరు గ్రామ శివారు ప్రాంతాన్ని ప్రమాదకర ప్రాంతంగా గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రహదారి వెడల్పు పెంచడం, అవసరమైన చోట్ల స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టడం, ప్రమాదాలపై ప్రత్యేక అధ్యయనం చేయాలని ప్రజలు కోరుతున్నారు...

మరో ప్రాణం పోయే వరకు వేచి చూస్తారా..?..

ప్రమాదం జరిగినప్పుడు బాధిత కుటుంబాల రోదనలు వినిపిస్తాయి. కొన్ని రోజులు చర్చలు జరుగుతాయి. ఆ తర్వాత పరిస్థితి మళ్లీ మొదటికొస్తుంది. కానీ ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆ నష్టం ఎప్పటికీ తీరనిది. పూడూరు రహదారిపై వరుస ప్రమాదాలు ఒక హెచ్చరికగా భావించి అధికారులు ఇప్పటికైనా మేల్కోవాల్సిన అవసరం ఉంది. మరిన్ని కుటుంబాల్లో విషాదం నింపకముందే రహదారి భద్రతా చర్యలు చేపట్టాలి. రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టాలి. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. లేదంటే పూడూరు శివారు రహదారి మరెన్ని నిండు ప్రాణాలను బలితీసుకుంటుందోనన్న ఆందోళన ప్రయాణికులను వెంటాడుతోంది.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుం డా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు, సమావేశాలు నిర్వహిం చరదాని, నిబంధ నలకు విరుద్దిదంగా డి.జే వినియోగిం చారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

నేరాలు-దారుణాలు

ప్రమాదవశాత్తు చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము కిష్టం పేట గ్రామానికి చెందిన బోయిని రాయమల్లు (55) అనే కూలీ ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.వివరాల్లో కి వెళితే అదే గ్రామానికి కళ్లేపెల్లి మధునయ్య క్షేత్రములో నీ టేక్ చెట్లను కోసేందుకు రాయమల్లు కూలీ వెళ్లి,చెట్టును కోస్తుండగాశనివారం ప్రమాద వశాత్తూ క్రిందపడ గా గమనించిన వ్యక్తులు ,తీవ్ర గాయాలైన మృతున్నీ చికిత్స నిమిత్తం జమ్మికుంటకు తరలించారు.మరింత మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా,మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

వచ్చునూరులో వృద్ధురాలు హత్య..

బంగారం దోచుకెళ్లి హత్య చేసినట్లు ఆనవాళ్లు..



తిమ్మాపూర్,ప్రభాత వార్త నవంబర్2: తిమ్మాపూర్ మండలం వచ్చునూరు గ్రామం లో ఉప్పులేటి లచ్చవ్వ 65 అనే వృద్ధురాలు అనుమానస్పద స్థితిలో మృతి చెందినది. తన నివాసంలో ఒంటరిగా ఉండే ఆమె.. రాత్రి పడుకున్నది. తెల్లవారి సమీపంలోనే ఉండే కొడుకు కుటుంబం ఆమె ఇంటికి వెళ్లగా మృతి చెంది కనిపించింది. ఆమె ఒంటిపై బంగారం లేకపో వడంతో ఆమెను కొట్టి చంపి బంగారం ఎత్తుకెళ్లినట్లు తెలు స్తున్నది. ఎల్ఎండీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారి స్తున్నారు.

వెంటిలేటర్‌పై చిన్నారి..

ఆదుకునేందుకు భగవతి చేయూత!

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: రెండున్నరేళ్ల చిన్నారి యజ్ఞశ్రీ తీవ్ర అనారోగ్యంతో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ప్రాణాలతో పోరాడుతోంది. చిన్నారికి ప్లాస్మా డయాలసిస్ చికిత్స అందిస్తుండగా, వైద్య ఖర్చుల కోసం సుమారు రూ. 20 లక్షలు అవసరమని వైద్యులు అంచనా వేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు శ్రీ భగవతి హెల్పింగ్ హ్యాండ్స్ ముందుకొచ్చింది. సంస్థ తరపున రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవతా దృక్పథాన్ని చాటుకుంది. ఆపదలో ఉన్నవారికి అండగా..గతంలోనూ పలు అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు శ్రీ భగవతి హెల్పింగ్ హ్యాండ్స్ సహాయం అందించింది. నిరుపేదల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మానవతా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సంస్థ చేస్తున్న సేవలను పట్టణంలోని పలువురు నాయకులు, ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్, సభ్యులు సైడ సాయి కుమార్, భూక్యా రవి నాయక్, ధర్మాజ్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మరణించిన హోంగార్డుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా

మరణించిన హోంగార్డుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



:పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మరణించిన హోంగార్డుల కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో విధులు నిర్వహిస్తూ మరణించిన హోంగార్డులు సుబ్బరాజు, శంకరయ్య కుటుంబాలకు ఎక్స్గ్రేషియా మంజూరైంది.ఈ సందర్భంగా ఎక్స్గ్రేషియా మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేక చొరవ తీసుకున్న పోలీస్ శాఖకు హోంగార్డుల కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉండగా లేదా ఇతర కారణాలతో మరణించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పోలీస్ కుటుంబాల్లో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు వారికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తామని పేర్కొన్నారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరి కుటుంబ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, మరణించిన హోంగార్డుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు విద్యార్థులు కృషి చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్లాస్టిక్ నివారణ ఉద్యమకర్త నాగిరెడ్డి మధుసూధన్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగి అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థినులు ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు రాశారు. అనంతరం ప్లాస్టిక్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి, అధ్యాపకులు తిరుపతి, రిజ్వానా, సునిత, శ్రీలత పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కండ్లపల్లి మోడల్ స్కూల్

జట్టుజగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల ఎస్.కే.ఎన్.ఆర్.డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖిపీఎం శ్రీ పాఠశాలలఖి జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు.బాలికల విభాగం వాలీబాల్ పోటీలలో ఈ పాఠశాల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి విజేతగా అవతరించింది.విజేతులైవిద్యార్థినులకు జిల్లా విద్యాశాఖాధికారి రాము చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి ప్రథమ స్థానం సాధించిన ఈ విద్యార్థినులు,త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా ఘన విజయం సాధించిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ సరితాదేవి, వైస్ ప్రిన్సిపాల్ కె.నాగేష్,వ్యాయామ ఉపాధ్యాయులు అజీమ్,వినీత్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందిస్తూ,రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షి ంచారు.

త్రోవను ఆక్రమించారని ప్రజావాణిలో ఫిర్యాదు

పరిష్కారం కానీ తప్ప వివాదంఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు

కొడిమ్యాల ప్రభాత వార్త :

కొడిమ్యాల మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామపంచాయతీ పరిధిలో ఓ ఇంటి ముందర రోడ్డుపై నే గోడ నిర్మించారని ప్రజావాణిలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు కాసిడి దేవేందర్ రెడ్డి, భాగ్యమ్మలు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని ఒక ప్రకటన లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గోడ నిర్మాణంతో ఇంటిలోకి వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే రోడ్డుపై అక్రమంగా నిర్మించిన గోడను సంబంధిత అధికారులు విచారించి గోడను వెంటనే తొలగించాలని అధికారులను బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

ఆయుష్ మల్టీ పర్పస్ వర్కర్ల పోస్టులకు దరఖాస్తు చేసులన్న

అభ్యర్థులకు నవంబర్ 6న రాత పరిక్ష : కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆయుష్ విభాగంలో మల్టీ పర్పస్ వర్కర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నవంబర్ 6న రాత పరిక్షి నిర్వహించ నున్నట్లు జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. ఈ నెల 27 వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యరార్థిలకు నవంబర్ 6న 11 గం.లకు జగిత్యాల కలెక్టరేట్ సముదాయంతో గల మీటింగ్ హాల్ (సమావేశ మందిరం రూం నెం. 38) లో రాత పరిక్ష ఉంటుంది. అభ్యర్థ్ములు నిర్ణీత సమయానికి 15.నిలు ముందుగా హాజరు కావాలని సూచించారు.

జగిత్యాలలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా...

భూమిని కాపాడాలని సర్పంచ్, కౌన్సిలర్, ప్రజలు కలెక్టర్ కు వినతి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.



.:జగిత్యాల జిల్లా కేంద్రంలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ వ్యవహారం కలకలం రేపుతోంది. జగిత్యాల పట్టణ శివారు సర్వే నెంబర్ 1601 లో గల ప్రభుత్వ భూమి, దానికి ఆనుకొని ఉన్న పాత నిజామాబాద్ రోడ్డును కొందరు అక్రమంగా కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ హస్తాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ డి. రాజవ్వ,జగిత్యాల మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు,స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.ఈ వివాదాస్పద భూమి జగిత్యాల మున్సిపాలిటీకి, హస్తాబాద్ గ్రామానికి మధ్యలో, జి.ఆర్. ఫంక్షన్ హాల్ ఎదురుగా జాతీయ రహదారి హైవే63 ను ఆనుకొని ఉందని,దీని విలువ బహిరంగ మార్కెట్ లో సుమారు 2 నుండి 3 కోట్ల రూపాయల వరకు ఉంటుందని వారు పేర్కొన్నారు.గతంలో ఈ భూమి విషయంలో స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా, అధికారులు స్వయంగా వచ్చి సర్వే చేసి హద్దులు నిర్ణయించి, ఇది ప్రభుత్వ రెవెన్యూ భూమి అని సూచిస్తూ బోర్డు కూడా ఏర్పాటు చేశారని సర్పంచ్, కౌన్సిలర్ గ్రామస్తులు తెలిపారు.మళ్ళీ తెరపైకి కబ్జా:అయితే, గత నాలుగు (4) నెలల క్రితం కొందరు వ్యక్తులు ప్రభుత్వం పెట్టిన హద్దురాళ్లను తొలగించి, ఆ భూమిని జెసిబిలతో చదును చేసి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా దశాబ్దాలుగా ప్రజలు ఉపయోగిస్తున్న పాత నిజామాబాద్ రోడ్డును కూడా మూసివేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయాన్ని మళ్ళీ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సర్వేయర్ ను పంపిస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు ఎవరూ రాలేదని, సర్వే చేయలేదని, హద్దులు మళ్ళీ నిర్ణయించలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు.ప్రభుత్వ భూమిని, ప్రజల రాకపోకలకు ఉపయోగపడే పాత రోడ్డును కాపాడాలని, వెంటనే రెవెన్యూ సర్వేయర్ ను పంపి తిరిగి హద్దులు నిర్ణయించి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిరక్ష ్య్ల వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని సర్పంచ్ రాజవ్వ, కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు, ప్రజలు హెచ్చర్నిచారు.హస్తాబాద్ సర్పంచ్, కౌన్సిలర్, లతో పాటు మాజీ సర్పంచ్ కరుణాకర్ రావు, మహేష్, వంశీ, రవి,బత్తుల గంగాధర్,రాజేశం,దామోదర్ రావు,లక్ష ్మణ్ రావు, గంగయ్య,వెంకటేష్,భగవంత రావు,మల్లారెడ్డి, రాం మోహన్ తదితరులు కలెక్టర్ ను కోరారు.

కోరుట్ల వార్త



ప్రజావాణిలో 9 దరఖాస్తులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



: పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 9 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి యల్. జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా, డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

విశ్రాంత ఉపాధ్యాయుడు చింత వెంకట రాములు మృతి

నివాళులర్పించిన జువ్వాడి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు చింత వెంకట రాములు సోమవారం మృతిచెందగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘన నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో ప్రజారోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేసినకల్వకుంట్ల కుటుంబం



కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే ఆయన తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఇద్దరు ప్రజారోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేశారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఈరోజు సందర్శించి ఆసుపత్రి వైద్య బృందం సిబ్బంది రోగులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆసుపత్రులకు స్థానిక ఎమ్మెల్యే చైర్మన్గా ఉంటారని, కోరుట్ల నియోజకవర్గంలో గతంలో తండ్రి ఇప్పుడు కొడుకు బాధ్యత రహితంగా వ్యవహరించి పేద ప్రజలకు సరైన వైద్యం అందకుండా సైంధవ పాత్ర పోషించారని, పేదలకు అన్యాయం చేశారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని 2023 ఎన్నికల సందర్భంగా నిర్మాణం పూర్తి చేయకుండానే హడావిడిగా ప్రారంభించారని, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నియోజకవర్గం పట్ల ఏమాత్రం అవగాహన లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, నాయకులు రిజ్వాన్ పాషా, మేడిపల్లి శేఖర్ రెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు.

పప్పు దినుసులపై ప్రభుత్వ మద్దతు ధర

క్వింటాలుకు 500 రూపాయల బోనస్

చొప్పదండి,ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి యొక్క పాలకవర్గ సమావేశం సోమవారం సంఘ కార్యాల యంలో అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సంఘంలో సభ్యత్వం ఉన్న రైతులనుండి పప్పు దినుసుల అయినటువంటి కంది, పెసర, శనగ, మినుముల పంటలను సంఘం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని అధ్యక్షులు తెలిపారు. పప్పు దినుసులపై ప్రభుత్వ మద్దతు ధరకు అదనంగా సంఘం ద్వారా క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందజేయడం జరుగుతుందని అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విత్తనాలు సంఘం ద్వారా అందించుటకు ఏర్పాటు చేస్తున్నామని రైతులు కూడా తమకు నచ్చిన విత్తనాలను కొనుగోలు చేసి పంట పండిస్తే సంఘం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ మరియు ఏఈఓ లతో ఈ సమావేశం లో చర్చించి మంచి దిగుబడిని ఇచ్చే విత్తనాల వివరాలను రైతులకు సూచించాలని



తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు కూడా నాలుగైదు రోజుల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చే ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు తాము ఆరుగాలం పండించిన ధాన్యాన్ని తక్కువ ధరలకు బయట మార్కెట్లో అమ్ముకోవద్దని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల లో ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నిజానపురం చందు కొట్టే చంద్రయ్య మారు తిరుపతి రెడ్డి, పూదరి సత్యం కుర్ర రాజయ్య గంకిడి కిష్టా రెడ్డి, లింగంపల్లి దేవదాస్, గాండ్ల రాజయ్య, భక్తు లక్ష్మి, గణపతి రెడ్డి, చొక్కల కనకయ్య సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారుల సంరక్షణకు పెద్దపీట వేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహ ర్ష

సుల్తానాబాద్‌లో శిశుగృహ ప్రారంభం

సుల్తానాబాద్, ప్రభాతవార్త: సంరక్షణ, రక్షణ అవసరమైన చిన్నారుల భద్రత, ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రేమపూర్వక వాతావరణంలో సంరక్షించాలని సూచించారు. సోమవారం సుల్తానాబాద్‌లోని బాలసదన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిశుగృహాన్ని ఆయన ప్రారంభించారు.

ఆరేళ్లలోపు చిన్నారులకు ఆశ్రయం...

శిశుగృహంలో కల్పించిన వసతులను కలెక్టర్ పరిశీలించారు. చిన్నారులకు అందించే సంరక్షణ, ఆహారం, వైద్య సదుపాయాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల సంరక్షణకు నోచుకోని, వదిలివేయబడిన, అనాథ, ఇతర కారణాలతో సంరక్షణ అవసరమైన పసిపిల్లలకు సురక్షితమైన ఆశ్రయం కల్పించడమే శిశుగృహ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జననం నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు అవసరమైన సంరక్షణ, పోషకాహారం, వైద్య సేవలు అందించడంతో పాటు వయస్సుకు తగిన అభివృద్ధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

భద్రతపై ప్రత్యేక శ్రద్ధ....

చిన్నారుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పిల్లలకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణం



కల్పించాలని, వారి అవసరాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పోషకాహారం అందించడం, ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, అవసరమైనప్పుడు వైద్య సేవలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

దత్తత ప్రక్రియకు చర్యలు..

శిశుగృహంలో సంరక్షణ పొందుతున్న అర్హులైన చిన్నారులకు చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా కుటుంబ వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత నిబంధనలను పాటిస్తూ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ రమేష్, సీడీపీఓ అనిత, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి జితేందర్, బాలసదన్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటించాలి..

ఎల్ నినో నేపథ్యంలో జలసిరి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి..

ఆరు తడి పంటల సాగును ప్రోత్సహించాలి.

వీబీజీరాంజీ పనులు వేగవంతం చేయాలి...

పైపులై న్, వాటర్ ట్యాంక్ లీకేజీలు, నీటి వృథా అరికట్టాలి.

ప్రతి వ్యక్తి నీటిని పొదుపు చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ ప్రభాతవార్త, ప్రతినిధి : ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజలు నేటి సంరక్షణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఐడీఓసీ లో ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడారు. అధికారులు విధిగా పర్యటించాలి.. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు తీసుకుంటున్న చర్యలను రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని.. మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటిస్తూ.. ప్రజల సాయంతో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వారంలో ఏ ప్రాంతాలకు వెళ్లారు.. చేపట్టిన అవగాహన కార్యక్రమాలతో నివేదిక రూపొం దించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ ల అధికారులు.. గ్రామాల్లో తరచుగా పర్యటిస్తూ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పాటించాల్సిన పంట మార్పిడి పద్ధతులను వివరించాలన్నారు. ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని వివరించారు. మండల స్థాయిలో రివ్యూ నిర్వహించండి. మండలంలో చేపట్టిన వీ బీజీ రాంజీ పనులు, నీటి సమస్యలు, ఇతర అభివృద్ధి పనులపై అధికారులు తరచుగా సమీక్ష నిర్వహిం చాలని పేర్కొన్నారు. పనుల పురోగతి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తీసుకోవా ల్సిన చర్యలను సిబ్బందికి వివరించాలని ఆదేశించారు. గ్రామాల్లో మంజూరైన ఫామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, ఊట కుంటల నిర్మాణాల దశలు , ఓహెచ్ఎస్ లీకేజీలు, తాగునీటి పైపులైన్ల పనులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కరువు పునరావాస చర్యలపై దృష్టి సారించండి తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కరువు పునరావాస చర్యలతో పాటు.. భూగర్భ జలాల స్థితి, పశుగ్రాసం కొరత, వీ బీ జీ రాంజీ పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





కోరుట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

3.5 లక్షల సామాగ్రి సీజ్ 4 దుకాణాలకు షోకాజ్ నోటీసులు

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని కిసాన్ రావుపల్లెలో పలు ఇండస్ట్రీలపై రాష్ట్ర విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ డిఎస్పి ఖలీల్ ఆధ్వర్యంలోని రోజ్ స్పెసీస్ మిల్లులో తనిఖీలు చేపట్టగా రూ. 13వేల, తినుబండారాలు సీజ్ సేజ్ చేసి, కాలం చెల్లిన కారంపొడిని పారబోశారు. శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీలో లేబల్ లేని సుమారు 3.5 లక్షల సామాగ్రిని సీజ్ చేశారు. పట్టణంలోని పూజా స్వీట్ హౌస్ లో తనిఖీలు చేపట్టి పలు తినబండారాలను, ఇటీవల నూతనంగా ప్రారంభించిన విజయ్ ఫ్యామిలీ రెస్టారెంట్లో తనిఖీలు నిర్వహించి తినుబండారాలను స్వాధీనం చేసుకొని పరీక్షలు నిమిత్తం తరలించారు. మిల్లులు, ఇండస్ట్రీలు, రెస్టారెంట్లు, హోటల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే చర్యలు తప్పవన్నారు. ఈ నాలుగు దుకాణాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, నోటీసులు జారీ అయిన వారం రోజుల్లో సరైన సమాధానం ఇవ్వని దుకాణాలపై కఠిన చర్యలతో పాటు దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల ఇప్పుడు సేఫ్టీ అధికారులు, ఎఫ్ఎస్టిఓలు అనూష, అంకిత్ రెడ్డి, రంజిత్ రెడ్డి అనూషలతోపాటు ఫుడ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోజ్ స్పెసెస్ మిల్లులో...

ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో మిల్లులో తయారు చేసే సామాగ్రి కాకుండా వేరే ఎక్స్పైరీ డేట్ లేని సామాగ్రిని ప్యాకింగ్ చేస్తూ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ మిల్లులో తయారుచేసే ఆహారం నాణ్యత కోసం ప్రజలకు హాని కలిగించేకొన్ని పదార్థాలు కలుపుతున్నట్లు గుర్తించారు..?

ఎస్ఆర్ఆర్ ఇండస్ట్రీలో...

ఈ ఎస్ ఆర్ ఆర్ ఇండస్ట్రీలో ప్రజలకు విక్రయించే రాగులు జొన్నలు ఎలాంటి లేబుల్ లేనట్టు గుర్తించి వాటిని సీట్ చేశారు. ఇందులో లైసెన్స్ లో ఉన్న ప్యాకింగ్ కాకుండా వేరే లైసెన్సు ఉన్న ప్యాకింగ్ చేసిన ఐటమ్స్ ని గుర్తించారు . ఇందులో సుమారు 50 బస్తాల రాగులు, 100 బస్తాల జొన్న సంచులకు ఎలాంటి లేబుల్ లేకపోవడంతో వాటిని సీజ్ చేశారు.

విజయ్ ఫ్యామిలీ రెస్టారెంట్, పూజ స్వీట్ హౌస్ లలో...

పట్టణంలోని విజయ్ ఫ్యామిలీ రెస్టారెంట్, పూజ స్వీట్ హౌస్ లలో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని అధికారులు గుర్తించారు. వాటి తనిఖీ కోసం ఆహారాన్ని సేకరించి టెస్టుల కోసం ల్యాబ్ తరలించారు.

దారిని ఆక్రమించారని ప్రజావాణిలో ఫిర్యాదు

పరిష్కారం కానీ దారి వివాదం..

కొడిమ్యాల ప్రభాత వార్త : కొడిమ్యాల మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామపంచాయతీ పరిధిలో ఓ ఇంటి ముందర రోడ్డుపై నే గోడ నిర్మించా రని ప్రజావాణిలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు కాసిడి దేవేం దర్ రెడ్డి, భాగ్యమ్మలు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని ఒక ప్రకటన లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గోడ నిర్మాణంతో ఇంటిలోకి వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే రోడ్డుపై అక్ర మంగా నిర్మించిన గోడను సంబంధిత అధికారులు విచారించి గోడను వెంట నే తొలగించాలని అధికారులను బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న బీజేపీ నిరాహారదీక్ష

నూతన సమీకృత మార్కెట్ నిర్మించి అందుబాటులోకి తేవాలి
బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్
మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు నిరక్ష ్యం వహిస్తున్నారని నిరసిస్తూ ఈ నెల 16న బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, శిథిలావస్థకు చేరిన కొత్త బస్టాండ్ స్థానంలో నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. పాత బస్టాండ్, డిపో, ఆరపేట ప్రాంతాల్లో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని కోరారు.అలాగే పట్టణంలోని అన్ని వార్డుల్లో దెబ్బతిన్న సీసీ రోడ్లను పునర్నిర్మించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 16న నిర్వహించే నిరాహార దీక్షకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు జూంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు గుంటుక హనుమాన్లు, ఐటీ సెల్ కన్వీనర్ పాసికంటి శ్రీనివాస్, తిరుసుల అర్జున్, కలాలి రాజారెడ్డి, అంబల జగన్మోహన్, పారుపల్లి గంగాధర్, సాంస్కృతిక కళల శాఖ ఇన్‌చార్జి శంబోజి శ్రీధర్, శంకు అశోక్, యువ మోర్చా అధ్యక్షుడు గోపనవేని రమేష్ యాదవ్, గుండు మోహన్, శంభోజి వివేక్, గుండవేని శేఖర్, మొగిలిపాక హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జన సురక్ష పథకాలపై అవగాహన.

.మల్లాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గుండంపల్లి గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్ష పథకాల అమలు, రీకేవైసీ ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అజమ్ జి. మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అర్హులైన వారికి పథకాల్లో నమోదు చేయడంతో పాటు ఖాతాదారులకు రీకేవైసీ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. అంజయ్య, ఫీల్డ్ ఆఫీసర్ దిలీప్, బ్యాంకు సిబ్బంది శ్రవణ్, ప్రవీణ్, రంజిత్, సిరిపూర్ పీఏసీఎస్ సీఈఓ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, బీమా పథకాలను మరింత చేరువ చేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

పాతదామరాజుపల్లి అభివృద్ధికి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు గ్రామస్థుల వినతి
మల్లాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని పాతదామరాజుపల్లి గ్రామంలోని మంచినీటి బావి నుంచి గోదావరి పుష్కర ఘాటు వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.వర్షాకాలంలో రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.

కుటుంబంలో కలహాలు వాటర్ ట్యాంక్ ఎక్కిన మహిళ..

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండలం వెల్ది గ్రామంలో జి. అంజలి మహిళ కుటుంబంలో కలహాలతో మనస్థాపానికి గురై మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఎక్కిన తనకు న్యాయం చేయాలంటూ గంటపాటు నిరసన వ్యక్తం చేసింది. గ్రామానికి చెందిన గూటం మల్లారెడ్డి భార్య అంజలి (మూగ మహిళ), తండ్రి ఎడ్ల కనక రెడ్డి రెండు కుటుంబాల కలహాలతో అంజలి ప్రభుత్వ హైస్కూల్ సమీపంలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంక్ ఎక్కి తనకు న్యాయం చేయాలంటూ మూగ సైగలతో రోధించింది. తండ్రి కనకా రెడ్డి ట్యాంక్ ఎక్కి కూతుర్ని ఎంత బతిమాలాడినా వినలేదు. సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మహిళకు నచ్చజెప్పడంతో ట్యాంకర్ నుండి కిందికి దిగి వచ్చింది. దీంతో ఒక్కసారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు

విద్యార్థులకు క్రమశిక్షణ, నిత్య హాజరు ముఖ్యం

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించడానికి, నిబంధనల ప్రకారం యూనిఫామ్, గ్రూమింగ్ పాటించేలా ప్రోత్సహించేందుకు సోమవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నెలవారిగా అత్యధిక హాజరు ఉన్న వారిని రెగ్యులర్ స్టూడెంట్ ఆఫ్ ది మంత్ గా, చక్కటి డ్రెస్ కోడ్ పాటించిన వారిని యూనిఫామ్ ఐకాన్ ఆఫ్ ది మంత్ గా ప్రకటించారు. ఇందుకు గాను 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 62 మంది విద్యార్థులను గుర్తించి వారికీ బహుమతిగా పెన్నులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉంటూ రోజువారీగా పాఠశాలకు హాజరుకావాలని, చదువు తో పాటు క్రమశిక్షణ, నిత్యం పాఠశాలకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య పౌల్ట్రీ ఫారం మునిసివేయాలి

ప్రజావాణిలో ఫిర్యాదు.
.మనకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని పెద్దదూపల్లి గ్రామంలో ఇళ్ల మధ్య ఉన్న పౌల్ట్రీ ఫారాన్ని గ్రామస్తులు అనారోగ్య సమస్యలకు కారణమవుతోందని, దానిని తొలగించాలని కోరుతూ వార్డు సభ్యుడు కేమసారంకుమార్ సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు.గ్రామంలో ఇళ్ల మధ్య సుమారు 12 వేల కోళ్లతో పౌల్ట్రీ ఫారం ఏర్పాటు చేసినట్లు, దాని వల్ల దుర్వాసన భరించలేకపోతున్నామని కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. పౌల్ట్రీ ఫారం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల దానిని వెంటనే తొలగించాలని కోరారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.

పోరండ్ల లో భూముల లీ సర్వే

తిమ్మాపూర్ప్రభాత వార్త :



మండలంలోని పోరండ్ల లో భూమురీ సర్వే సోమ వారం ప్రారంభం అయింది. ఈ సందర్భంగా రైతులకు తహసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేను రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు సర్వే తరువాత అభ్యంతరాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చని అన్నారు. గ్రామంలో మొదట గ్రామ సరిహద్దులు కొలత చేస్తామన్నారు. ఆ తరువాత ప్రభుత్వ స్థలాలు, అబాది స్థలాలు,పట్టా భూములు కొలత చేయడం జరుగుతుందని తెలిపారు. కొలత సమయంలో పట్టాదారులకు సమాచారం ఇస్తామని తెలిపారు. పట్టదారులు, పక్కన భూ యజమానులు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోధ శ్రీనివాస్,డీఐ శ్రీనివాస్, ఆర్ఐ రవీందర్, జీపీవో రవీందర్ పాల్గొన్నారు.



అనుమతి లేని ఇంటి నిర్మాణం ఆపాలని ప్రజావాణి లో పిర్యాదు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న నూతన ఇంటి నిర్మాణం ఆపాలని, పిర్యాదు చేసినా పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన రేండ్ల రమేష్ అనే వ్యక్తి పట్టణంలోని మండలపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపిడివో మహేందర్ రెడ్డి కి పిర్యాదు చేశారు.గ్రామంలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా,ఎలాంటి సెట్ బ్యాక్ చేయకుండా కిటికీలు ఏర్పాటు చేస్తున్నాడని, పంచాయతీ కార్యదర్శి కి పిర్యాదు చేసినా పట్టించుకోలేదని రమేష్ పిర్యాదులో పేర్కొన్నారు.

ప్రజావాణికి రెండు వినతులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష ్యంతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి రెండు వినతులు స్వీకరించారు. ఈ రెండు వినతులు రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా అధికారులు వెల్లడించారు. వాటిని తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత శాఖ అధికారులకు పంపించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

లలిత కళా సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల రిలే దీక్షలు



మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి లలిత కళా సమితి స్థలం కబ్జాకు గురైందని, దానిని కాపాడటంలో అధికారుల నిరక్ష్యాన్ని నిరసిస్తూ నవంబర్ 4, 5, 6 తేదీల్లో మూడు రోజుల పాటు రిలే నిరసన దీక్షలు నిర్వహించనున్నట్లు సమితి ప్రతినిధులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపాత బస్టాండ్‌లోని శాస్తి చౌరస్తా వద్ద ఖాదీ ప్రధాన గేటు పక్కన ప్రతిరోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు దీక్షలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాకారుల ఆత్మగౌరవ పోరాట గీతాన్ని ఆవిష్కరించారు.ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని సంస్థ స్థలాన్ని కాపాడి పాత తాలూకా ప్రాంత కళాకారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోధూరు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, డి.ఎల్.ఎన్. వర్మ, మర్రి భాస్కర్, క్రాంతి కుమార్, రాజారం తదితరులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలంలోని సారంపల్లి, గోపాలరావుపల్లె,అంకిరెడ్డిపల్లె,ఓబులాపూర్, గండిలచ్చపేట గ్రామాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగెల రాజు ప్రారంభించారు.స్థానిక సర్పంచులు గుగ్గిళ్ళ లావణ్యనర్సయ్య గౌడ్,గుండు ప్రేమ్ కుమార్,రాగుల రాజిరెడ్డి,కొమ్మెట పర్శయ్య, జంగిటి అంజయ్య లతో కలిసి ఆయన కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మునిగెల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని,రైతులు తమ వరి ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ తహసీల్దార్ మురళీకృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,నాయకులు లింగాల భూపతి,



జూపల్లి రాజేశ్వర్ రావు,పొన్నాల పరశురాం,కొత్త రవి,పెద్దూరి తిరుపతి,పడిగే శ్రీనివాస్,ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు యాస సందీప్,సీనియర్ నాయకులు సునీల్ రెడ్డి, ప్రేమ్,రాజు,గుగ్గిళ్ళ భారత్, ఎడ్ల తిరుపతి,రాములు,శ్రీనివాస్,బాను,శ్రీశైలం, శ్రీధర్,లక్ష్మణ్,చందు,నరేష్,ఏపిఎంచంద్రయ్య,మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోతల వేళ కష్టాల కడలి...అయోమయములో అన్నదా!

చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతన్నల ఆరాటంతక్కువ ధరకే ధాన్యం కొనుగోలు..అయోమయంలో అన్నదాతలు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

అటు తుఫాన్ భయం..ఇటు చేతికొచ్చిన వరి పంటను కోసి ఇంటికి చేర్చుకోవాలనే ఆరాటం..దీనికి తోడు దళారుల ధరల దోపిడీతో మండలంలోని రైతన్నలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడుకోవాలో..లేక గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది.వాతావరణంలో మార్పులు,తుఫాన్ హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన నెలకొంది.కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను త్వరగా కోసి ధాన్యాన్ని సురక్షి తంగా నిల్వ చేసుకోవాలని రైతులు ప్రయత్నిస్తున్నారు.అయితే ఇదే అదునుగా భావిస్తున్న కొందరు దళారులు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతుల శ్రమను పీక్కుతింటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఒకవైపు అకాల వర్షాలు వస్తాయేమోనన్న భయం..మరోవైపు ధాన్యం కొనుగోలులో దళారుల మాయాజాలం అన్నదాతలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.పెట్టుబడులు పెరిగి,సాగు ఖర్చులు భారమైన తరుణంలో ఆశించిన ధర లభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రభుత్వం వెంటనే ధాన్యం అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి,మద్దతు ధరకు కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేసి,తమ కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

తంగళ్లపల్లిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో ఓటు చోర్ అంటూ ప్రధాని నరేంద్ర మోడీ పై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఢిల్లీ రామ్ లీలా మైదానంలో చేపట్టిన నిరసనను నిరసిస్తూ మండల బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.మండల బీజేపీ అధ్యక్షుడు వేన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ భారత పౌరుడికి ఒకే ఓటు హక్కు ఉండాలని ఎస్ ఐ ఆర్ ప్రక్రియ చేపట్టారని,దీని ద్వారా రెండు చోట్ల ఓటు ఉన్నవారిని,ఇతర దేశాల నుండి వలస వచ్చి అక్రమంగా దొంగ సర్టిఫికెట్లతో ఓటు పొందిన వారిని తొలగిస్తున్నారని అన్నారు.అనర్హుల పేర్లు తొలగిస్తుంటే కాంగ్రెస్ తప్పుదోవ పట్టించేలా ర్యాలీలు చేస్తోందని,దేశంలో నా ఓటు తొలగించారని ఏ భారతీయుడూ చెప్పలేదని,అనుకోకుండా తొలగితే పత్రాలతో మళ్లీ పొందవచ్చని తెలిపారు.దొంగ ఓట్లతోనే కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని,అందుకే ధర్నాలు చేస్తోందని విమర్శించారు.దేశ యువత ప్రధాని మోడీ వైపే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు శ్రీధర్ రావు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

మండేపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులకు షూ,సాక్స్ పంపిణీ

.560 మంది విద్యార్థులకు అందజేసిన సర్పంచ్ సాగర్..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి లోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు షూ,సాక్స్ లు పంపిణీ చేశారు.పాఠశాలలో చదువుతున్న 560 మంది విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గాదగోని సాగర్ షూ, సాక్స్ లను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు తిమ్మనగరం దేవదాస్,ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేముల మురళి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులుగా శ్రావణ్ కుమార్



ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ ను బీజేపీ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా సోమవారం పార్టీ అధిష్ఠానం నియమించింది.పార్టీ నాపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల పెద్దూరి శ్రావణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించి,ప్రోత్సహించిన బీజేపీ జిల్లా అధ్యక్షులకు,మండల అధ్యక్షులకు,సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను,నిబద్ధతతో నిర్వహిస్తూ,గ్రామములో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

సిరిసిల్ల వార్త

కనీస వేతనం 26,000 అమలు చేయాలి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఎన్నికలలో ఇచ్చిన హామీ 26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అంగన్వాడి అధ్యక్షురాలు మమత డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా సమకృత కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ , ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ అంగన్వాడీలకు అదనపు భారంగా మారిన బీఎల్ఓ డ్యూటీలను తక్షణమే రద్దు చేయాలి. అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పెండింగ్లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, ఆరోగ్యలక్ష్మి మ్, ఈవెంట్స్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలన్నారు. పీఎఫ్, హెల్త్ కార్డ్ సౌకర్యం , ప్రమాదవశాత్తు , విధి నిర్వహణలో మరణిస్తే రూ. 25 లక్షల ఎక్స్గ్రేషియా , 10 వేల పెన్షన్ అందించాలన్నారు.గ్రేడ్ 2 సూపర్వైజర్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయాలన్నారు. సరుకుల కొనుగోలు సరఫరాకు టెండర్ల ప్రక్రియను రద్దు చేసి, టీచర్లకే నేరుగా సరుకులు కొనుగోలు చేసే విధంగా బడ్జెట్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పద్మ, అంగన్వాడి టీచర్ హెల్పర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నవంబర్ 1వ తేది నుండి 30 వరకుజిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

అకాల వర్షానికి తడిసిన ధాన్యం

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో రైతుల కష్టం వృధా అయింది.ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దయింది.గ్రామంలో వరి కోతలు జరిగి సుమారు 10 రోజులు అవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని బండలపై,కల్లాల్లో ఆరబెట్టుకుంటున్నారు.ఈ క్రమంలో తంగళ్లపల్లి మండలంలో ఒక్కసారిగా బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయి వరద నీటిలో కొట్టుకుపోయింది.కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించి ఉంటే ఈ నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే అంకుసాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఎస్ఐఆర్2026 ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

ఏఎస్డీ జాబితా, డిలీషన్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలి


ఫారం6, 7, 8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

ప్రతి తొలగింపు, మార్పునకు సరైన ఆధారాలతో స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలి

రికార్డులు, ఆధారాలను పక్కాగా నిర్వహించాలి

నవంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం కావాలిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్2026) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్2026 ప్రక్రియ పురోగతి, పెండింగ్లో ఉన్న అంశాలు, తుది ఓటర్ల జాబితా ప్రచురణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఏఎస్డీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్) జాబితాలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో ధ్రువీకరించాలని, సరైన విచారణ లేకుండా ఏ ఒక్క అర్హుడైన ఓటరు పేరు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.డిలీషన్ జాబితాలో ఉన్న ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, పేరు తొలగించడానికి గల కారణాలు, అందుకు సంబంధించిన ఆధారాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ఓటరు నుంచి వచ్చిన అభ్యంతరాలు, వివరణలు, సమర్పించిన పత్రాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.ఫారం6 ద్వారా కొత్త ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు, ఫారం7 ద్వారా వచ్చిన అభ్యంతరాలు, ఓటరు పేరు తొలగింపునకు సంబంధించిన అభ్యర్థనలు, ఫారం8 ద్వారా వచ్చిన చిరునామా మార్పులు, ఓటరు వివరాల సవరణలు తదితర దరఖాస్తుల పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. ఎలాంటి దరఖాస్తులు పెండింగ్లో లేకుండా నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓటర్ల జాబితాలో పేరు చేర్పులు, తొలగింపులు, మార్పులకు సంబంధించి అధికారులు తీసుకునే ప్రతి నిర్ణయానికి స్పష్టమైన కారణాలు తెలియజేస్తూ స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన నోటీసులు, నోటీసుల అందజేత వివరాలు, విచారణ నివేదికలు, ఓటర్లు సమర్పించిన ఆధారాలు, సంబంధిత పత్రాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా అభ్యంతరాలు వచ్చినప్పుడు సంబంధిత రికార్డులు అందుబాటులో ఉండేలా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.నోటీసులు జారీ చేసిన ప్రతి ఓటరుకు నిబంధనల ప్రకారం స్పందించేందుకు, తమ వాదనలు వినిపించేందుకు తగిన అవకాశం కల్పించాలని తెలిపారు. క్షేత్రస్థాయి విచారణను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి దశలో తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.జిల్లాల వారీగా ఏఎస్డీ జాబితా, డిలీషన్ జాబితా, ఫారం6, 7, 8 దరఖాస్తుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ముందు అన్ని వివరాలను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్2026 ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్ను ప్రకటించిన నేపథ్యంలో, నవంబర్ 26, 2026వ తేదీలోగా నోటీసుల జారీ, విచారణలు, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 30, 2026వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించాల్సి ఉన్నందున, ఈ గడువులను దృష్టిలో ఉంచుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ప్రసూనాంబ, ఆర్.డి. ఓ లు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా పై కలెక్టర్ కు ఫిర్యాదు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల పరిసర ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి యథేచ్ఛగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, ఇసుక మాఫియా ఆగడాలకు చెక్ పెట్టాలని కోరుతూ బీఆర్ఎస్ యువ నాయకుడు వొడ్నాల సాగర్ అధికారులను ఆశ్రయించారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్కు నాలుగు పత్రాల ద్వారా పూర్తి ఆధారాలతో కూడిన ఫిర్యాదును సమర్పించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని, ఈ వ్యవహారంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి ఇసుక రవాణా సాగిస్తున్న మాఫియా కార్యకలాపాలను తక్షణమే నిలువరించాలని, అక్రమ రవాణాతో పాటు ఇసుక ధరల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ



ఫిర్యాదుపై కలెక్టర్ సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించి, సంబంధిత మైనింగ్ అధికారులకు అక్రమ ఇసుక రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేసినట్లు తెలిపారు.

బియ్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్ జితేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పరిధిలోని రైస్ మిల్లులు, హోల్సేల్,రిటైల్ బియ్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్ జితేందర్ రెడ్డి సోమవారం స్పష్టం చేశారు. మార్కెట్లో బియ్యం కృత్రిమ కొరత సృష్టించకుండా,అధిక ధరలకు విక్రయించకుండా నిరోధించడానికి పౌరసరఫరాల శాఖ క్షేత్రస్థాయి యంత్రాంగం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు.మ్యాక్స్ నిల్వలు, గోదాములు,దుకాణాలలో అక్రమంగా బియ్యాన్ని నిల్వ ఉంచకూడదని,ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని సూచించారు.ఎమ్మార్పీ లేబుళ్లను మార్చడం చట్టరీత్యా నేరమని, బ్రాండెడ్ బ్యాగులలో తక్కువ నాణ్యత కలిగిన బియ్యాన్ని నింపి వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతేకాకుండా నిర్దేశిత పరిమాణం ప్రకారం తూకం ఉండాలని,26 కిలోల పేరుతో తక్కువ బరువు ఉన్న బస్తాలను విక్రయిస్తే మోసపూరిత కొలతల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జిల్లాలోని ప్రతి రైస్ మిల్లు, హోల్సేల్,రిటైల్ షాపు ఎదుట రోజువారీ నిల్వ వివరాలు,ప్రభుత్వం నిర్ణయించిన విక్రయ ధరల బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వీటితో పాటు ట్రేడ్ లైసెన్స్,జీఎస్టీ, ఆహార భద్రతా లైసెన్సులను ప్రదర్శించాలని, రోజువారీ కొనుగోలు,అమ్మకాల వివరాలతో కూడిన స్టాక్ రిజిస్టర్ను సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలోని డిప్యూటీ తహశీల్దార్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నారు.తనిఖీల్లో అక్రమ నిల్వలు,ధరల ట్యాంపరింగ్,తూకంలో తేడాలు గమనించినా,రికార్డులు సక్రమంగా లేకపోయినా సంబంధిత వ్యాపారులపై నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి హెచ్చరించారు.

జగిత్యాల వార్త



మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్‌ను పరామర్శించిన ప్రముఖులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



:మాజీ సీనియర్ మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్ ని ప్రముఖ జ్యోతిష్య పండితులు కోయరాజు స్వామి ప్రముఖ వ్యాపారవేత్త చంద్రశేఖర్ గౌడ్ అప్పల రాజు, సతీష్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.గతంలో ఎడమ మోకాలికి మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న రాజేశం గౌడ్ , ఇటీవల కుడి మోకాలికి కూడా శస్త్రచికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటూ కోలుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. రాజేశం గౌడ్ కూడా వారిని ఆప్యాయంగా పలకరించి, వారి పరామర్శకు కృతజ్ఞతలు తెలిపారు.

హైకోర్టు ఉత్తర్వుల మేరకు బాలుడిని దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు అప్పగిస్తాం

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

సీడబ్ల్యూసీ అనుమతి, పరిపాలనాపరమైన కారణాలతో అప్పగింతలో జాప్యం

ఈరోజు రాత్రి లేదా రేపు ఉదయం బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తాం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో దత్తత తీసుకుని పెంచుకుంటున్న బాలుడిని అధికారులు శిశు సంక్షేమ కేంద్రానికి తరలించారంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న వార్తల పై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ స్పందించారు.బాలుడిని పెంచుకుంటున్న తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, గౌరవ హైకోర్టు జారీ చేసిన ఇంటరిమ్ రిలీఫ్ ఉత్తర్వుల మేరకు బాలుడిని దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.బాలుడిని పెంచుకుంటున్న మహిళ సామాజిక మాధ్యమాల్లో వెల్లడించిన వివరాల ప్రకారం, తమకు సంతానం లేకపోవడంతో హిందూ సంప్రదాయం ప్రకారం బాలుడిని దత్తత తీసుకుని గత మూడేళ్లుగా పెంచుకుంటున్నామని, అయితే ఈ వ్యవహారంపై వచ్చిన వార్తల నేపథ్యంలో అధికారులు బాలుడిని శిశు సంక్షేమ కేంద్రానికి తరలించారని ఆమె పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ విషయం పై వారు న్యాయవాది ద్వారా గౌరవ హైకోర్టును ఆశ్రయించగా, బాలుడిని వారికి అప్పగించాలని ఇంటరిమ్ రిలీఫ్ ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిపారు.సీడబ్ల్యూసీ అనుమతి, ఇతర పరిపాలనాపరమైన ప్రక్రియల కారణంగా బాలుడిని అప్పగించడం లో కొంత జాప్యం జరిగిందని, ఈ ప్రక్రియను పూర్తి చేసి ఈరోజు రాత్రి లేదా రేపు ఉదయం బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొర

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్ యంగా విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి తెలిపారు. గ్రామంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేసే క్రమంలో అధిక సామర్థం గల ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇటీవల కాలంలో తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో గృహ వినియోగదారులు, వ్యాపారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. విద్యుత్ సమస్యల కారణంగా గ్రామ ప్రజలకు అసౌకర్యం కలగకుండా అవసరమైన మోలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామ అవసరాలను గుర్తించి విద్యుత్ సమస్యల పరిష్కారానికి సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం నర్స య్య, విద్యుత్ శాఖ ఏడీ ఆర్. మహేందర్, ఏఈ బి. భాస్కర్, ఎస్ఎల్ఐ రమేష్ బాబు, లైన్ ఇన్స్పెక్టర్ కొండయ్య, లైన్మెన్ శంకర్, జేఎల్ఎంలు మనోజ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

అమ్మవారి సాక్షిగా ప్రమాణానికి సిద్ధం..

తలవినీతికి పాల్పడింది మీవాళ్లే.. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టేది ఎవరిని?
ఎనిమిది నెలల పాలనలో ఇదేనా మార్పు?
కొబ్బరికాయ కొట్టాలంటే కమీషన్ కట్టాలా?
కార్పొరేషన్‌లో కమీషన్ల క్యాలిక్యులేటర్
!అభివృద్ధి ముసుగులో వసూళ్ల దందా?
కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు చల్ల హరిశంకర్ సవాల్

కరీంనగర్, ప్రభాతవార్త

:నగరంలో అవినీతికి పాల్పడిన వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెడతామంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. ముందుగా తన సొంత పార్టీకి చెందిన నాయకులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. ఎనిమిది నెలల 15 రోజుల బీజేపీ పాలనలో నగరంలో జరిగిన అభివృద్ధి, అవినీతి ఆరోపణలపై సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు.కొబ్బరికాయలు కొట్టడమే అభివృద్ధా? జనరల్ ఫండ్, యూఐడీఎఫ్ నిధులు కలిపి సుమారు రూ.100 కోట్లతో 100 నుంచి 120 పనులకు శంకుస్థాపనలు చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని, వాస్తవంగా ఎన్ని పనులు ప్రారంభమయ్యాయని ప్రశ్నించారు. శిలాఫలకాలు, కొబ్బరికాయలకే పాలన పరిమితమైందని విమర్శించారు. కాంట్రాక్టర్లకు పనులు అప్పగించే విషయంలో కమీషన్ల కోసం ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, కాంట్రాక్టర్లను స్వేచ్ఛగా విచారిస్తే వాస్తవాలు బయటపడతాయని అన్నారు. పనులు పూర్తిచేసిన వారికి బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని, కొద్దిపాటి పనులకే చెల్లింపులు జరిగిన తీరుపైనా విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ఇంటి నిర్మాణానికీ వసూళ్లా? భవన నిర్మాణ అనుమతుల పేరుతోనూ అక్రమ వసూళ్ల జరుగుతున్నాయని హరిశంకర్ ఆరోపించారు. అనుమతి ఉన్న భవనాలకు ఒక్కో స్లాబ్‌కు రూ.50 వేలు, అనుమతులు లేని నిర్మాణాలకు రూ.లక్ష వరకు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. గత ఎనిమిది నెలల 15 రోజుల్లో జారీ చేసిన భవన నిర్మాణ



అనుమతుల వివరాలను పరిశీలించి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడాలని కేంద్ర మంత్రికి సూచించారు.అమ్మవారి సాక్షి గా ప్రమాణానికి సిద్ధం తాను చేస్తున్న ఆరోపణలను ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నానని హరిశంకర్ ప్రకటించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మహాశక్తి ఆలయానికి రావాలని, అమ్మవారి సాక్షి గా తడిబట్టలతో ప్రమాణం చేసేందుకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. బీజేపీకి చెందిన 34 మంది కార్పొరేటర్లను కూడా తీసుకురావాలని కోరారు. తన ఆరోపణలు తప్పని తేలితే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతానని, నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధ్యత మీదే.. సమాధానం చెప్పాలి..ఎన్నికల సమయంలో నగర అభివృద్ధి బాధ్యత తనదేనని హామీ ఇచ్చిన బండి సంజయ్.. ఇప్పుడు అవినీతి జరుగుతోందని చెబుతున్నప్పుడు ఇన్నాళ్లూ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తన పార్టీ నాయకులపై చర్యలు తీసుకోకుండా ఇతరులకు హెచ్చరికలు జారీ చేయడం ఏమిటని నిలదీశారు. ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపించాలని, లేదంటే కాంట్రాక్టర్లు, బాధితులు, ఆధారాలతో ప్రజల ముందుకు వస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అనూప్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు ఆరె రవి, చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, రాజ్‌కుమార్, బండ శ్రీకాంత్, యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,నాయకులు, మిడిదొడ్డి నవీన్, సత్తినేని శ్రీనివాస్, తదితరులు

జాతీయ వేదికపై ఐ వి వై విద్యార్థుల పతకాల పంట

కొత్తపల్లి ,ప్రభాతవార్త

కరీంనగర్ సీతారాంపూర్ లోని ఐ వి వై హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో నిర్వహించిన ఇండియన్ రోప్ స్కిప్పింగ్ ఫెడరేషన్ (ఐఆర్ఎస్ఎఫ్) నేషనల్ ఫెడరేషన్ కప్ పోటీల్లో ఆరు పతకాలను సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారు.రోప్ స్కిప్పింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మూడు స్వర్ణాలు, ఒక రజతం, రెండు కాంస్య పతకాలను సాధించారు.అండర్17 విభాగంలో వి. సాయి తేజ స్పీడ్ స్ప్రింట్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించగా, సింగిల్ డబుల్ అండర్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. టీమ్ ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో పి. క్రుతిక్ కుమార్, ఎస్. శ్రేయాన్ష్ స్వర్ణ పతకాలు సాధించి జట్టు ప్రతిభను చాటారు.రజత, కాంస్యాలతో .అండర్10 విభాగంలో జి. త్రిషుల్ రెడ్డి సింగిల్ డబుల్ అండర్ ఈవెంట్‌లో రజత పతకం సాధించాడు. అండర్12 విభాగంలో శ్రేయాన్ పటేల్ స్పీడ్ స్ప్రింట్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని



అందుకున్నాడు.విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ పసుల మహేష్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో విద్యార్థులు పతకాలు సాధించడం పాఠశాలకు గర్వకారణమని, వారి కృషి, పట్టుదలకు ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.ఈ విజయానికి విద్యార్థుల నిరంతర సాధన, క్రమశిక్షణతో పాటు పీఈటీ ఉపాధ్యాయుల కృషి ఎంతో దోహదపడిందని

తల్లి మరణం తండ్రి జైలుకు ఏడేళ్ల చిన్నారికి పోలీసుల అండ

చిన్నారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించిన కరీంనగర్ రూరల్ పోలీసులు

ప్రభాత వార్త కరీంనగర్ రూరల్

కరీంనగర్ రూరల్: మగపిల్లవాడు పుట్టలేదనే కారణంతో భార్యను హత్య చేసిన భర్త జైలుకు వెళ్లడంతో ఏడేళ్ల చిన్నారి మహాన్య అనాథగా మిగిలింది. తల్లి మరణం, తండ్రి జైలుపాలు కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న చిన్నారికి కరీంనగర్ రూరల్ పోలీసులు అండగా నిలిచారు.గత నెల 25వ తేదీ రాత్రి భార్యను హత్య చేసిన కేసులో దావు చంద్రకుమార్ జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. వీరికి ఏడేళ్ల కుమార్తె దావు మహాన్య ఉంది. చిన్నారిని చూసుకునే బాధ్యత కలిగిన తాత కూడా అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆమె సంరక్షణ, భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది.ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి చిన్నారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారులకు సమాచారం అందించారు.దీంతో స్పందించిన అధికారులు ఔట్రీచ్ వర్కర్ ఎన్. స్వరూపను పోలీస్ స్టేషన్‌కు పంపించారు. చిన్నారి భవిష్యత్తు,



సంరక్షణ, విద్యను దృష్టిలో ఉంచుకొని ఆమె తాత సమక్షంలో కరీంనగర్ రూరల్ పోలీసులు చిన్నారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (దిజూది)కి అప్పగించారు.చిన్నారిని సంరక్షణ కేంద్రానికి అప్పగించే సమయంలో అక్కడున్న పోలీస్ సిబ్బంది, ప్రజలు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. చిన్నారికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షి స్తూ ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.ఈ మానవీయ కార్యక్రమంలో చొరవ చూపిన ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఔట్రీచ్ వర్కర్‌ను పలువురు అభినందించారు.నేరాల నియంత్రణతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి, బాధితులకు భరోసా కల్పించడం కూడా పోలీసుల బాధ్యత అని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

యువతి మరణానికి కారణం అయిన వ్యక్తి అరెస్ట్

కొత్తపల్లి ,ప్రభాతవార్త

శాతవాహన యూనివర్సిటీలో ఎల్ ఎల్ బి చదువుతున్న యువతి ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు పోలీసులు తెలిపిన వివరాల మేరకు రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మండల కేంద్రానికి చెందిన దక్కలి చిన్నయ్య లక్ష్మ దంపతులకు ఐదుగురు కూతుర్లు ఉన్నారు అందులో మూడవ కూతురు అయిన దక్కలి చంద్రకళ (30) కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో ఎల్ ఎల్ బి ద్వితీయ సంవత్సరం చదువుతుంది. గతంలో పరిచయము ఉన్న మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీకి చెందిన గజ్జల హరికృష్ణ అను అతనితో పరిచయం



ఏర్పడి ప్రేమగా మారింది తర్వాత కాలంలో హరికృష్ణ చంద్రకళను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి పలుమార్లు శారీరకంగాను దగ్గరయ్యాడు. కొద్ది రోజుల తర్వాత నేను పెళ్లి చేసుకోనని నువ్వు చస్తే మరొక అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని చంద్రకళను శారీరకంగాను మానసికంగాను బాధపెట్టి ఆత్మహత్య చేసుకునేలా పురమాయించాడు. నిన్న చంద్రకళ మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో తన హాస్టల్ గదిలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది ఆత్మహత్యకు కారణమైన నిందితుని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ గా తెలిపినారు.



శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో సువర్ణప్రాశన హోమం

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం,ఆయురారోగ్యం మరియు శ్రేయస్సును ఆకాంక్షి స్తూ సువర్ణప్రాశన హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రాల నడుమ ప్రత్యేకహోమ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు సాంప్రదాయబద్ధంగా సువర్ణప్రాశన ముక్కలను వేశారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో ఆరోగ్యం, శారీరక దృఢత్వం, మానసిక వికాసం పెంపొందుతుందనీ తెలిపారు .కార్యక్రమంలో కోల అన్నారెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ యజ్ఞంలో పాల్గొని పూజలు నిర్వహించారు, ఆచార్యులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపదమిత్ర శిక్షణ ఫేజ్ 2 ముగింపు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను రక్షించేందుకు యువతలో సేవాభావం, ధైర్యసాహసాలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష ్యంతో నిర్వహించిన ఆపదమిత్ర శిక్షణ,ఫేజ్ 2 ఏడు రోజుల పాటు విజయవంతంగా కొనసాగి,2వ తేదీ సోమవారం ముగిసింది.మంచిర్యాల జిల్లా గుడిపేటలోని 13వ బెటాలియన్‌లో శిక్షణ కార్యక్రమం ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఏ) కరీంనగర్ మరియు శాతవాహన విశ్వవిద్యాలయానికి చెందిన మొత్తం 102 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 13వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ శ్రీ ఎం. వెంకటేశ్వర్లు, సీఐ శ్రీ అశోక్ కుమార్,మంచిర్యాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జై కిషన్ ఒజా, శ్రీ జ్ఞానేశ్ పాల్గొన్నారు,ఎస్ ఆర్ ఆర్,కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ,వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీ పి.నితిన్, శ్రీ టి. రాజయ్య,టి,జి,సి,జి టి,ఏ,రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎన్ ఎస్ ఎస్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ డా. కె. సురేందర్ రెడ్డి, శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్.కోఆర్డినేటర్ డా.ఈ.మనోహర్ హర్షవ్యక్తంచేస్తూవిద్యార్థులను అభినందించారు.అదేవిధంగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. దూసారపు విజయ్ కుమార్, డా. కంచు తిరుపతి, డా.కాంపల్లి అర్జున్, డాక్టర్ గుర్రం రాజేంద, బి.ఎలిజబెత్ రాణి,డా.పడాల తిరుపతి,డాక్టర్ మెట్ట వెంకటేశ్వర్ల ను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి.

.కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ ప్రభాతవార్త



:ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, డిఆర్ఓ స్వామి.. తదితర శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం దరఖాస్తులు 287 రాగా.. అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 121, కరీంనగర్ నగర పాలికకు 45, హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 39 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కోర్టు కేసులు, లోకాయుక్త కేసులు, ఎన్ హెచ్ఆర్సీ, విద్యా సంబంధిత దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఆయా మండలాలు రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం తో పాటు అధికారుల పనితీరును డీఆర్వో స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు.

సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వంపై పోరాటమే

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను పెడచెవిన పెడుతూ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై పోరాటమేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం ఇచ్చే పీఆర్సీని ఇప్పటివరకు ప్రకటించలేదని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ కూడా ఉద్యోగులకు అందడం లేదని తెలిపారు. నూతన హెల్త్ కార్డు ఇవ్వడం బాగున్నప్పటికీ, అనారోగ్య సమస్యల పరిష్కారం కోసం రిటైర్డ్ ఉద్యోగులు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళితే ఆసుపత్రులు సహకరించడం లేదని అన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తూ పీఆర్సీని ప్రకటించకపోతే రిటైర్డ్ ఉద్యోగులంతా ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధంగా ఉన్నారని, త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున ప్రభుత్వం



ఉద్యోగులను మోసం చేస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిగణనలోకి తీసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. ఉస్మాన్ భాష, జిల్లా ప్రధాన కార్యదర్శి జూలి మహేందర్ రెడ్డి, నాయకులు గంజి చేయవర్ధన్, సరెడ్ల రాజమణి, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ జన్మదిన సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు అన్నదానం.

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలోని, మారుతి నగర్ లో గల ,సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ , టిపిసి ఉపాధ్యక్షులు,డాక్టర్ బల్మూర్ వెంకట్ జన్మదినోత్సవ వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాగరాజు ఆధ్వర్యంలోదివ్యాంగుల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న దివ్యంగ విద్యార్థులందరికీ పండ్లు, స్వీట్లు పిల్లలందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాగరాజు మాట్లాడుతూ, పేదల పెన్నిధి ,యువకిశోరం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బర్మూరు వెంకట్ జన్మదినోత్సవ వేడుకలు సాయి సదన్ దివ్యాంగ విద్యార్థుల విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఇంకా మా అన్నయ్య ఎన్నో జన్మ దినోత్సవాలు జరుపుకోవాలని, ఎంతోమంది సామాన్య ప్రజలకు ,ఆయన ఉపయోగపడాలని అన్నారు.ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ, సహృదయుడు



,మంచి మనసున్న మంచి మనిషి, డాక్టర్ బల్మూర్వెంకట్ మరెన్నో జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవాలని, భగవంతుడు వారికి అష్టైశ్వర్యాలు ,ఆయురారోగ్యాలు ఇవ్వాలని, ఆయన పేద ప్రజలకు, సహాయపడే భాగ్యాన్ని ఆ పరమాత్ముడు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాచనపల్లి గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్,శ్యామ్, కాంగ్రెస్ నాయకులు, పిల్లల తల్లిదండ్రులు,ఆశ్రమ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట పత్తి మార్కెట్ ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలోని పత్తి మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సందర్శించి పత్తి క్రయవిక్రయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల కింద 9,000 పై చిలుకు ఉన్నటువంటి పత్తి ధర పూర్తిగా సోమవారం రోజు రూ8,000 నుంచి రూ 8,500 వరకు ఉండేసరికి 1000 రూపాయలు తగ్గడం ద్వారా ఒక చిన్న రైతు 10 క్వింటాళ్లు తీసుకువస్తే రూ10,000 నష్టపోతున్నాడనీ తెలిపారు.ఆవరేజ్ గా గతంలో ఉన్నటువంటి ధరను మళ్ళీ ఎదావిదిగా ఉండేలా చూస్తే రైతు నష్టపోకుండా ఉంటాడనీ మార్కెట్ కార్యదర్శి కూడా చెప్పడం జరిగిందని తెలిపారు. అలాగే సిసిఐ మ్యాచర్ చూస్తే దానివల్ల కొంత నష్టపోతున్నారనీ అందుకనే ఇక్కడున్న ఖరీదుదారులందరూ కూడా ధర తగ్గిస్తున్నారని రైతులు చెప్తున్నారనీ ఏదేమైనా రైతుకు మద్దతు ధర కల్పించే బాధ్యత మనందరిదనీ తెలిపారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటను ఇక్కడకు



తీసుకువచ్చిన తర్వాత మార్కెట్లో ఒక ధర అయిన తర్వాత మళ్ళా వ్యాపారస్తుల దగ్గరికి వచ్చేసరికి మళ్ళీ ధర తగ్గిస్తున్నారు అంటే అలాంటి కార్యక్రమాలు చేయకుండా చూడాలని కోరారు.ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ కి వ్యవసాయ శాఖ సెక్రటరీ కి కూడా తెలియజేస్తామని తెలిపారు. వ్యాపారస్తులు సిండికేట్ గా మారి ధరలు తగ్గిస్తున్నారని రైతులు చెప్తున్నారనీ నేను కూడా ఒక పది బండ్లకి బండి బండికి తిరిగి చూస్తే ఆవరేజ్ గా 8,600 8,700 యావరేజ్ గా 8,500 నుంచి మధ్యలో వాళ్ళు కొనుక్కుంటున్నారనీ తెలిపారు.

ఉత్సాహంగా దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండల పరిధిలోని దివ్యాంగ విద్యార్థులకు సోమవారం నిర్వహించిన క్రీడా పోటీలు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారని మండల విద్యాధికారి (ఎంఈఓ) విడపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగ విద్యార్థులు క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, సహాయక ఉపకరణాలతో పాటు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, ఉత్సాహం పెరుగుతాయని, తాము



కూడా అన్ని రంగాల్లో రాణించగలమనే నమ్మకం వారిలో కలుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో భాగంగా విద్యార్థులకు కుర్చీ పరుగు, రన్నింగ్, ఫ్రాగ్ జంప్, క్యారం, డ్రాయింగ్, బకెట్ ఇన్ ద బాల్ వంటి అంశాల్లో పోటీలు నిర్వహించారు. పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ డీఎం శోభారాణి, ఐఈఆర్‌పీ దిడ్డి జ్యోతి, స్పెషల్ ఎడ్యుకేటర్లు పైడాకుల సదయ్య, రావుల స్వాతి, ఫిజియోథెరపిస్ట్ ఐలేని స్వప్న, సీఆర్‌పీ తాళ్లపల్లి అమరేందర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దివ్యంగా విద్యార్థులకు...మండల స్థాయి క్రీడలు ప్రారంభం.

వీణవంక, ప్రభాత వార్త

:వీణవంక మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ప్రప్రాతమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో దివ్యంగా విద్యార్థిని,విద్యార్థులకు సోమవారం మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి ఎస్ .శోభారాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారికి విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు కల్పించడం ద్వారా



వారిలో ఆత్మవిశ్వాసం ,స్వతంత్రంగా జీవించాలనే సంకల్పం పొందుతా రని వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమోళి, ఉపాధ్యాయుడు నాగిరెడ్డి ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ,రాజకుమార్,శ్రీనివాస్ రాజు,పి ఈ టి మోనిక తో పాటు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ గౌడ్

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన శివరాత్రి రాజయ్య(57)గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం కడుపు నొప్పి భరించలేక ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందగా ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ గౌడ్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉంటూ వారి వృత్తి అయిన ఒడ్డరి మట్టి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించే వారిని నిరుపేద కుటుంబానికి చెందిన శివరాత్రి రాజయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాల ఖర్చుల కోసం మృతుని కొడుకు శివరాత్రి ప్రవీణ్ కి రూ 5000 అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.

హుజురాబాద్ యువకుడికి పీహెచ్‌డీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యెదులాపురం రామబ్రహ్మం కుమారుడు యెదులాపురం రంజిత్ కుమార్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రతిష్ఠాత్మక డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టా సాధించారు. జాతీయ ర్యాంకింగ్స్ (ఎన్ఐఆర్ఎఫ్) పరిశోధనా సంస్థల విభాగంలో తొమ్మిదవ స్థానంలో నిలిచిన అకాడమీ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్ (ఏసీఎస్ఐఆర్) నుంచి ఆయన ఈ డాక్టరేట్ అందుకున్నారు. యూజీసీనెట్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) సహకారంతో హైదరాబాద్‌లోని జాతీయ పరిశోధనా సంస్థ సీఎస్ఐఆర్ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) వేదికగా నానోస్ట్రక్చర్డ్ ఐరన్ ఆక్సైడ్లు, ఎంట్రోపీఇంజినీర్డ్ స్పినెల్ ఫెర్రైట్ల తయారీ, విశ్లేషణ, అయస్కాంత, శక్తి నిల్వ అనువర్తనాలపై ఆయన తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ పరిశోధనలో భాగంగా అంతర్జాతీయ పీర్ రివ్యూడ్ జర్నల్స్‌లో రంజిత్ కుమార్ 17 పరిశోధనా వ్యాసాలను ప్రచురించగా, హుజురాబాద్‌కు గర్వకారణంగా నిలిచిన ఆయన విజయంపై కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

కేతు బచావో అభియాన్ పై రైతులకు అవగాహన.

వీణవంక, ప్రభాత వార్త



:వీణవంక మండలము బ్రాహ్మణపల్లి గ్రామములో సోమవారం కేతు బచావో అభియాన్ పై రైతులకు మండల వ్యవసాయక ఆధ్వర్యములో అవగాహన సదస్సు జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా కె వి కె శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వరికొయ్యలు కాల్చడం వలన పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని తెలిపారు.అధిక ఎరువులు వాడడం వలన భూసారం తగ్గడం జరుగుతుందని,అందుకని జనుము,జీలుగా,పిల్లి పెసర కలియదున్నడం మూలంగా భూమిని కాపాడుకోవడం జరుగుతుందని అన్నారు.అంతే కాకుండా రైతులకు వివిధ పంటల సాగు విధానంపై వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల కుమారస్వామి,సహాయ సంచాలకురాలు సునీత, ఏఓ గణేష్, ఎఈఓ గౌతమి,ఉప సర్పంచ్ రవీందర్,సెక్రటరీ హరీష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు గుడిపాటి వీణవాణిపై చర్యలు తీసుకోవాలని ధర్నా

అక్రమాలకు పాల్పడిందని విచారణలో తేలినా చర్యల్లో జాప్యం ఎందుకని ప్రశ్న

ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వీణావాణిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం వడకాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న గుడిపాట ి(ఊకంటి) వీణావాణి మోసపూరిత విధానాలతో, పలు అక్రమాలకు పాల్పడిం దని ఆమెపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. పెద్దఎత్తున ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వీణావాణి చేసిన అక్రమాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సోమవారం ప్రజావాణిలో ఎంపీడీఓ కు వినతిపత్రం సమర్పించారు. గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వీణావాణి విద్యా శాఖ అధికారులను చీటింగ్ చేసిన విషయమై జిల్లా విద్యాధికారులకు ఫిర్యాదు చేయగా, మండల విద్యాధికారి జరిపిన విచారణలో ఊకంటి (గుడిపాటి) వీణావాణి తప్పు చేసినట్టు, మోసానికి పాల్పడ్డట్టు స్పష్టంగా తేటతెల్లమైందని అయినప్పటికీ ఆమె పై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. అక్రమంగా ప్రభుత్వ ధనాన్ని దోపిడీ చేసేందుకు ఫోర్జరీ సంతకాలతో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించిందని,ఆ నకిలీ పత్రాల ద్వారా ప్రజాధనాన్ని దోచుకుందని,తద్వారా



ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను మోసం చేసిందని నిర్ధారణ జరిగినం దున ఆమె పై చీటింగ్,ఫోర్జరీ క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చ రించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గొల్లపల్లి రాంరెడ్డి,పెద్దోళ్ల ఐలయ్య, కొమ్మ ఐలయ్య, దొడ్ల రాజయ్య,తీగల అశోక్,మల్లెత్తుల అంజి యాదవ్, మేరుగు కనకయ్య, ఐల నరేష్,అమరగాని వేణు,ఎల్లేష్,అమరగాని హరీష్ పాల్గొన్నారు.



పలు గ్రామాలు సందర్శించిన డిఆర్డిఓ

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని వాడకాపూర్ గ్రామంలో డిఆర్డిఓ కాలిందిని కచ్చా డ్రైనేజ్ పనులను పరిశీలించారు. అలాగే గ్రామంలో జరిగే పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు పనుల్లో జాబితా లేకుండా చూసుకోవాలని, పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఏపీవో సదానందం, సిబ్బంది ఉన్నారు.

6 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నిందితుడిపై కేసు నమోదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అక్రమంగా నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల పీడీఎస్ సన్నబియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి కె.శ్రీనాథ్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల ఓ ఇంట్లో పౌరసరఫరాల శాఖ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు సన్నబియ్యాన్ని సేకరించి, అధిక ధరకు విక్రయించేందుకు బ్యాగుల్లో నింపుతున్న బజ్జూరి శంకర్‌ను అధికారులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 23 బ్యాగుల్లో ఉన్న 6 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న శంకర్‌పై నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో డీటీసీఎస్ పోచయ్య, సీఎస్ఐ రాజిరెడ్డి, కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



రసవత్తరంగా ఆఫీసర్స్ క్లబ్ ఎన్నికల పోరు

అసెంబ్లీ ఎన్నికల స్థాయిలో అభ్యర్థుల ప్రచారం.... జోరుగా విందు రాజకీయాలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పట్టణంలోని ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈనెల 15వ తేదీన జరగబోయే ఈ ఎన్నికలు సాధారణ క్లబ్ ఎన్నికల్లా కాకుండా, ఏకంగా ఎమ్మెల్యే ఎన్నికల హడావుడిని తలపిస్తుండటం విశేషం. కార్యవర్గంలో కీలక పదవులను కైవసం చేసుకునేందుకు బరిలో నిలిచిన అభ్యర్థులు తమ ప్రచార పర్వాన్ని ముమ్మరం చేశారు. ఓటర్లయిన క్లబ్ సభ్యులను ఆకట్టుకునేందుకు పోటీదారులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యక్తిగత పరిచయాలు, స్నేహ బంధాలను గుర్తుచేస్తూ తమకే మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా ఆత్మీయ సమ్మేళనాలు, విందులు, దావతులతో క్లబ్ రాజకీయం ఒక్కసారిగా ఊపందుకుంది. ఇందులో భాగంగానే ఇటీవల పెద్దపాపయ్యపల్లి శివారులో సభ్యులను ప్రసన్నం చేసుకునేందుకు ఓ భారీ దావత్ ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అసలు ఇంతటి స్థాయిలో జరుగుతున్న ప్రచారం కేవలం క్లబ్ పదవుల కోసమేనా.... ? లేక పట్టణంలో తమ పరపతి, పలుకుబడిని చాటుకోవడానికా....? అనే కోణంలో పట్టణ ప్రజల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. సాధారణ రాజకీయ ఎన్నికలను తలపిస్తున్న ఈ పోరులో క్లబ్ సభ్యులు ఎవరి వైపు మొగ్గు చూపుతారు....? నూతనంగా ఎన్నికయ్యే కార్యవర్గం క్లబ్ అభివృద్ధికి ఎలాంటి అడుగులు వేస్తుంది....? అనేది తేలాలంటే ఈ నెల 15 వరకు వేచి చూడాల్సిందే.

డెంగ్యూతో చికిత్స పొందుతూ యువకుడి మృతి

గొల్లపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త):



డెంగ్యూ మహమ్మారి ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. డెంగ్యూ వ్యాధితో చికిత్స పొందుతూ యువకు డు మృతి చెందిన విషాద ఘటన గొల్లపల్లి మండలంలోని చందోలి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు వివరాల ప్రకారం.. చందోలి గ్రామానికి చెందిన పిట్టల రమేష్(32) గత పది రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోగా తొలుత వైరల్ ఫీవర్‌గా నిర్ధారించి వైద్యులు చికిత్స అందించారు. కాగా మూడు రోజుల క్రితం మరోసారి పరీక్షలు నిర్వహించగా డెంగ్యూగా నిర్ధారణ అయింది. దీంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించగా,మెరిగైన్ వైద్యం కోసం అక్కడి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో గత మూడు రోజులుగా చికిత్స పొందుతున్న రమేష్ సోమవారం మృతి చెందాడు. రమేష్ చందోలి గ్రామంలోని పీఏసీఎస్ సొసైటీలో సబ్‌స్టాఫ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య లాస్యతో పాటు ఆరేళ్ల కుమారుడు హర్షన్, ఐదేళ్ల కుమార్తె శ్రీనిత్య ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న రమేష్ అకాల మరణంతో భార్య, ఇద్దరు చిన్నారులు దిక్కులేనివారయ్యారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన పిల్లలను చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు. రమేష్ మృతితో చందోలి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

పెద్దపల్లి వార్త



ఆలయ పునర్నిర్మాణానికి రూ.20 వేల విరాళం

అల్లం భాగ్యలక్ష్మీ-సత్యనారాయణ దంపతుల ఔదార్యం

సుల్తానాబాద్, ప్రభాతవార్త: గట్టెపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్‌కు చెందిన అల్లం భాగ్యలక్ష్మీ-సత్యనారాయణ దంపతులు రూ.20 వేల విరాళం అందజేశారు. ఆలయ పునర్నిర్మాణం గురించి యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తుమ్మరాజ్ కుమార్ వారికి వివరించగా, వారు వెంటనే స్పందించి తమవంతు సహకారంగా విరాళాన్ని అందించారు. దైవ కార్యానికి దాతృత్వంతో ముందుకొచ్చిన దంపతులను పలువురు అభినం దించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి సంతోష్‌కుమార్, కరెంగుల హరీష్, కరెంగుల అజయ్, కోడి సాయికుమార్ పాల్గొన్నారు. ఆలయ పునర్ని ర్మాణానికి సహకరించిన దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



పంట మార్పిడి మీద అవగాహన సదస్సులు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలంలోని కాచాపూర్, చీమలపేట, కొనరావుపేట గ్రామాలలో యాసంగి సీజను లో ఎల్ నినో ప్రభావం, వరికి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగు గురించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ నినో ప్రభావం వలన నీటి ఎద్దడి ని దృష్టిలో ఉంచుకొని వరికి ప్రత్యామ్నాయంగా పెసర, మినుము, మొక్కజొన్న, శనగ, వేరుశనగ, జొన్న, పొద్దు తిరుగుడు,నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి టీ. ప్రత్యూష, ఎఈఓ లు జి. రాజేష్,జి .కిరణ్మయి,టి. రాకేష్ పలు గ్రామాల సర్పంచులు పెంట కావేరి కిషోర్, లంక స్వామి,నల్ల నరేందర్ రెడ్డి,ఉప సర్పంచులు దాడి మనోహర్,తొంటి మధుకర్,కత్తెర్ల రాయమల్లు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్‌కు వినతి..

జూలపల్లి,ప్రభాతవార్త: మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెస్ జేఏసీ ప్రకటించిన దశలవారీ ఉద్యమ కార్యా చరణలో భాగంగా,మండల స్థాయి కార్యక్రమంలో సోమవారం జూలపల్లి మండల తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు కి వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా పెద్దాపూర్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న సమస్య లను వివరించారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన తహసీల్దార్, ఉపాధ్యాయుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.



వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి సూచించారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం, పర్లపల్లి , నల్లగొండ ,బాలయ్య పల్లి మక్తపల్లి, రామకృష్ణ కాలనీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను స్థానిక సర్పంచ్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సీజన్ లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ఏ రకానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 గా నిర్ణయించారు. అదనంగా సన్న రకాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించనుందని అన్నారు.రైతులు ధాన్యంలో తేమ 17 శాతానికి మించకుండా, చెత్తాచెదారం లేకుండా ఆరబెట్టి తీసుకురావాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జినుక మారుతి,సీఈఓ ఆంజనేయులు, ఆలయ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, పలు గ్రామాల



సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లుజక్కుల కేశవులు, కాసార్ల సంపత్, గుంటి వేణు, పోలసాని సత్యనారాయణ రావు, పొన్నాల చిరంజీవి, కొమ్మెర మల్లారెడ్డి, నరహరి సుధాకర్ రెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్,పాకాల మంజుల, ఉప్పులేటి శాంతమ్మ,పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు,సెంటర్ ఇన్చార్జిలు తదితరులున్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారమే ఐఎన్టియుసి ప్రధాన లక్ష్యం

ఐఎన్టీయూసీ ఆర్ జి త్రీ ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త

కార్మికుల సమస్యలు పరిష్కరించడమే ఐఎన్టీయూసీ ప్రధాన లక్ష్యమని ఐఎన్టియుసి ఆర్ జి త్రీ ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం,ఓసిపి వన్ , ఎస్!!డి సెక్షన్, బేస్ వర్క్షాప్లో ఆధ్వర్యంలో గేట్ మీటింగ్లు నిర్వహించారు. నాన్ ఆపరేషన్ పిట్ సెక్రటరీ ఎనగందుల సదానందం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఆర్ జి త్రీ !! ఏపీ ఏ ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్మికులు లేవనెత్తిన పలు సమస్యకు సమాధానమిస్తూ, ఐఎన్టీయూసీ కి స్ట్రక్చర్ మీటింగ్లో మాట్లాడే అవకాశం లేకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, ఆయన సహకారంతో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో పలుమార్లు కలిసి సమస్యలను వివరించినట్లు తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేసేందుకు ముందడుగు పడిందని, దీపావళి తర్వాత ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలను వెల్లడిస్తామని తెలిపారు.మెడికల్ బోర్డుల విధానంలో మార్పులు తీసుకువచ్చి, ప్రతి ఏరియాలో అక్కడే మెడికల్ బోర్డులు నిర్వహించేలా అధికారుకు ఆదేశాలు ఇప్పించినట్లు తెలిపారు. కార్మికులకు వైద్య పరీక్షల్లో ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. సెంటినరీ కాలనీ కార్మికుల తాగునీటి సమస్య పరిష్కారానికి సుమారు రూ.9 కోట్లతో నూతన పైప్లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. సెంటినరీ కాలనీ నుంచి సైలో బంకర్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు, కార్మికుల చిరకాల కోరిక అయిన ఇన్కమ్ ట్యాక్స్ రద్దు అంశాన్ని ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ఫైనాన్షియల్ ఇయర్లో చెల్లించే విధానంపై చర్చించినట్లు తెలిపారు. కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కారానికి అధికారులతో పాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకుల తో కమిటీ ఏర్పాటు చేశామని, దీనికి సంబంధించిన



విధివిధానాలను ఖరారు చేయాలని కోరినట్లు తెలిపారు.బొగ్గు ఉత్పత్తి, కొత్త బొగ్గు బ్లాకులు: గత ప్రభుత్వ హయాంలో కొత్త బొగ్గు బ్లాకులను సాధించడంలో విఫలమయ్యారని విమర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నైన్ బొగ్గు గనిలో ఉత్పత్తి ప్రారంభించి యాదాద్రి పవర్ ప్లాంట్ కు బొగ్గు సరఫరా చేస్తున్నట్లు, అలాగే మణుగూరు డీప్సైడ్ బొగ్గు బ్లాక్, తాడిచర్ల బ్లాక్లను సింగరేణికి కేటాయించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి కృషి చేసిందన్నారు. గత పదేళ్ల పాలనలో సింగరేణి ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, కార్మికుల మౌలిక వసతులు నిరక్ష్యానికి గురయ్యాయని, సింగరేణి నిధులను ఇతర ప్రాంతాల్లో వినియోగించడం వల్ల సంస్థ పరిధిలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.కార్మికుల సమస్యలను పరిష్కరిండమే ఐఎన్టి యుసి ప్రధాన లక్ష్యమని, కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూ వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపిస్తామని స్పష్టం చేశారు. గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో విఫలమవుతోందని, ప్రతి అంశంలో ఐఎన్టియుసి, కాంగ్రెస్లను విమర్శించడం సరికాదని అన్నారు.కార్మికులు ఐఎన్టియుసి చేస్తున్న కృషిని గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకుడు గడ్డం తిరుపతి యాదవ్, బ్రాంచ్ సెక్రటరీ నరెడ్ల శ్రీనివాసరావు, బ్రాంచ్ అడ్వైజర్ జక్కుల దామోదర్ రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ముప్పిడి శ్రీనివాస్, ఆపరేషన్ పిట్ సెక్రటరీ తోకల ప్రవీణ్, దిబీశి పిట్ సెక్రటరీ కిషన్ నాయక్, భీముని శ్రీనివాస్, గాదె సమ్మయ్య, వేగోళపు చుక్కయ్య, రాజన్న, కొమ్ము ఓదెలు, నూతి శ్రీనివాస్, హేమలత, బొగ్గుల మల్లేష్, పిన్నింటి రాంరెడ్డి, తుంగపిండి ఆనంద్, కాంతాల కిషన్ రెడ్డి, తుంగపిండి నారాయణ, దేవేందర్ రెడ్డి, లెక్కల సమ్మిరెడ్డి, చావన్, రెడ్డపాక రాయమల్లు, ముద్దసాని రమణారెడ్డి, విజయ్ కుమార్, గుమ్మడి అంజి, గుండేటి శ్రీను, భూమయ్య, మల్లేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తునికాకు కూలీలకు శఠగోపం

177 మంది ఖాతాల్లో రూ.2 వేల నుండి రూ.3 వేల వరకు కోత

కల్లేదారుపై చర్యలు తీసుకోవాలని గోపాల్ పూర్ గ్రామస్తుల ఆవేదన

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కు ఫిర్యాదు

మంథని రూరల్ ప్రభాతవార్త

:మంథని మండలం గోపాల్ పూర్ గ్రామంలో తునికాకు సేకరణ కూలీలు తీవ్రంగా నష్టపోయారు. 2026 మే నెలలో జరిగిన తునికాకు సేకరణలో కూలీలకు రావాల్సిన పూర్తి డబ్బులు రాకపోవడంతో గ్రామంలో ఆందోళన నెలకొంది. మంథని మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన దాదాపు 177 మంది గిరిజన, పేద కూలీలు మే నెలలో ఎండను లెక్క చేయకుండా అడవిలో తునికాకు సేకరించారు. వారు కోసిన కట్టల లెక్క ప్రకారం ఒక్కొక్కరికి రూ. 8 వేల నుండి రూ. 10 వేల వరకు రావాలి. కానీ వారి బ్యాంక్ అకౌంట్లలో మాత్రం కేవలం రూ. 5 వేలు, రూ. 6 వేలు మాత్రమే జమ అయ్యాయి. ఒక్కొక్కరికి రూ. 2,000 నుండి రూ. 3,000 వరకు తక్కువ పడింది. దీనిపై కూలీలు సంబంధిత కల్లేదారును, ఆఫీసులో అడిగితే "ఆఫీసులో తప్పుగా కొట్టారు, సరి చేస్తాం" అంటూ దాటవేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు సరిచేయలేదు.కార్డులు కూడా లాక్కున్నారని ఆరోపణదే కాకుండా మా వద్ద ఎలాంటి ఆధారం లేకుండా కల్లేదారు మా తునికాకు కార్డులన్నీ తీసుకుని వెళ్లిపోయాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కార్డులు చేతిలో లేకపోవడంతో మేము ఎంత సేకరించామో చెప్పుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము చేసిన కట్టలకు పూర్తి డబ్బులు మా అకౌంట్లో పడేలా చూడాలి. మా కార్డులు మాకు ఇప్పించాలి" అంటూ గోపాల్ పూర్ గ్రామ ప్రజలు మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు.గ్రామస్తుల డిమాండ్:177 మంది కూలీల అకౌంట్లను వెంటనే సరిచేసి, తక్కువ పడిన రూ.23 వేలు తిరిగి జమ చేయాలి. కల్లేదారు తీసుకెళ్లిన తునికాకు కార్డులను తిరిగి కూలీలకు అప్పగించాలి. ఈ వ్యవహారంలో నిరక్ష్యం వహించిన సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. ఎండనక, వాననక కష్టపడి అడవి బిడ్డలు సేకరించిన తునికాకు డబ్బుల్లో కోత పడటం అన్యాయమని, అటవీ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్నా మాజీ సర్పంచ్ బూరుగు శంకర్ గౌడ్ ను సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్, మేదర బోయిన కుమార్



యాదవ్, కాపరబోయిన భాస్కర్, రోడ్డ శ్రీనివాస్, రేండ్ల కుమార్, బొంకురి పోశం, సైన్ల సత్యనారాయణ, దామెర శ్రీనివాస్, జాపతి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతుల పై కలెక్టర్ కు సర్పంచ్ వినతి.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము పోతిరెడ్డిపల్లి నుండి హిమ్మత్ నగర్ క్రాస్ రోడ్డు వరకు ఉన్న రహదారి ఇసుక లారీల అధిక లోడుతో వెళ్లడం మూలంగా పూర్తిగా దెబ్బతిని ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులేదుకొంటున్నార ని వెంటనే రోడ్డు మరమ్మతు లు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా కు పోతిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ గజ్జెల్ల మొగిల్యయ్య,వార్డు సభ్యులు ఐలవేన కుమార్,నరకుడు రమేష్ , గేల్లు అశోక్ లు వినతి పత్రం అందజేశారు.దీనిపై స్పందించిన కలెక్టర్ అధికారులకు సమాచారం అందించి,మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి జన్మదిన వేడుకలు.



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు సోమవారం మండల కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు టపాసులు కాల్చి ,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శీలం నరసింహ రెడ్డి,అడిగొప్పుల వెంకన్న, గుంటి రవీందర్, మందారపు నరేష్,గుంపుల గట్టయ్య,మోహన్ రెడ్డి,తిరుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం వెంటనే ప్రభాకర్ రాజీనామా చెయ్యాలి

కరువు మండలముగా ప్రకటించటం లో విఫలం

బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా



చిగురుమామిడి, ప్రభాత వార్త :

చాలా కాలంగా కరువుతో అల్లాడుతున్న చిగురుమామిడి మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న చిగురుమామిడి మండలంలో ఇంతటి తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నా,ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ధ్వజమెత్తారు.దశాబ్దాలుగా మెట్ట ప్రాంతంగా ఉన్న ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,రైతులకు న్యాయం చేయలేని పక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిరక్ష్యం చేస్తోందని నాయకులు ఆరోపించారు.ఒకవైపు ప్రాజెక్టులను గాలికొదిలేసి, మరోవైపు వరి వేయవద్దంటూ రైతులను భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమన్నారు.ప్రస్తుతం మండలంలో నెలకొన్న పరిస్థితులు ప్రకృతి ఇచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల తెచ్చిన కరువు అని వారు స్పష్టం చేశారు.చిగురుమామిడి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని, 420 అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే వెంటనే దిగిపోవాలన్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు, మండల ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.అనంతరం వినతిపత్రాన్ని తహసిల్దార్ కనకయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాక్స్ చైర్మన్ వెంకటరమణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి,సర్పంచ్ బోయిని రమేష్, నాయకులు రామోజు కృష్ణమాచారి, సన్నీల్ల వెంకటేష్,బెజ్జంకి లక్ష్మణ్,మిట్టపల్లి మల్లేశం,కత్తుల రమేష్, పెసరి రాజేశం, అనుమాండ్ల సత్యనారాయణ,బుర్ర తిరుపతి, ఎస్ కే సిరాజ్, మేడబోయిన రాజు,కాసర్ల హరీష్,కాశబోయిన రాజు,శ్యామకూర సంపత్ రెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి,చెప్యాల నారాయణరెడ్డి,తాటికొండ సందీప్ రెడ్డి,కత్తుల ప్రశాంత్,అంజిరెడ్డి,సిద్దెంకి రాయమల్లు,తోట శ్రీనివాస్,చెరుకు సంజీవ్,మ్యాదరవేణి ప్రవీణ్ కుమార్,బిళ్ళ చంద్రరెడ్డి,మహంకాళి కొమురయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో వీడని మూఢనమ్మకాలు

శవ అంతిమ యాత్ర వెళ్లకుండా దారికి కారు.

రుద్రంగి ప్రభాత వార్త :

ప్రభుత్వ యంత్రాంగం అధికారులు మూఢనమ్మకాలు, మానవత్వలపై ఎంత అవగాహన కల్పించిన గ్రామాలలో మూఢనమ్మకాలు, అనుమానాలు అపోహలు పోవడం లేదు. రుద్రంగిలో అలాంటి విచిత్ర అమానవీయ సంఘటన చోటుచేసుకుంది. చనిపోయిన వ్యక్తి అంత్యక్రియలు నిర్వహించేందుకు తీసుకు వెళుతుండగా ఇంట్లో పెళ్లి జరిగింది, పూజ చేసుకుంటున్నాం ఈ దారి నుండి అంత్యక్రియలు జరిపించడానికి వెళ్లొద్దు అంటూ దారికి కారు ద్విచక్ర వాహనం అడ్డుపెట్టి శవయాత్రను అడ్డుకున్నారు. దీంతో ఇంట్లో మనిషి చనిపోయి పుట్టెడు దుఃఖంలో అంత్యక్రియలకు తీసుకువెళుతున్న శవయాత్ర కొద్దిసేపు నిలిచిపోయింది. మరో దారి నుంచి వెళ్దామంటే ఎప్పుడు వెళ్లే దారిలోనే వెళ్లాలి కొత్తగా ఇటు



ఎందుకు వస్తారు అనడంతో గత్యంతరం లేక దారికి అడ్డుపెట్టిన కారు బైక్ పక్కన ఉన్న చిన్న సందులో నుంచి భయం భయంగా శవయాత్రను అంత్యక్రియలకు తీసుకెళ్లారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు ఇలాంటి వి పునారోహితం కాకుండా అంత్యక్రియలకు శవయాత్ర తీసుకెళ్లకుండా కారు ద్విచక్ర వాహనం అడ్డుపెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి.

.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రభాత వార్త కోనరావుపేట

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంఅందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమవిద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్యను ఆడిగి తెలుసుకొని.. వారి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఈ రోజు ఆహార పదార్థాలు సిద్ధంగా ఉన్నాయో పరిశీలించారు. మెనూ, భోజనం తదితర అంశాలపై విద్యార్థులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు హాస్టల్ లో వసతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ఉన్నత విద్య అభ్యసించాలని, అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు.

వార్డు సభ్యులపై దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్రంలో లక్షకు పైచిలుకు ఉన్న వార్డు సభ్యులు అందరం ఐక్యంగా కలసి వార్డు సభ్యుల సంఘం పక్షాన నిరంతరం పోరాడుతున్నామని తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట వార్డు సభ్యులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వార్డు సభ్యులపై దాడులు జరుగుతే వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పరామర్శిస్తూ వారికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఎక్కడైనా రాష్ట్రంలో వార్డు సభ్యులపై దాడులు జరిగినట్లయితే తక్షణమే వార్డు సభ్యుల సంఘం కు తెలియజేయాలని తెలిపారు. వార్డు సభ్యులపై దాడులు చేస్తే సర్పంచ్ మరియు ఇతర ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు రాజన్న సిరిసిల్ల జిల్లా వార్డు సభ్యుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలంలోని పలు ప్రాంతాలలో సమయపాలన పాటించకుండా ప్రభుత్వ అధికారులు ఇంస్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే సమయపాలన పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తెలిపారు.

కష్టాల్లో కర్షకుడు

కొనుగోలు కేంద్రాల కోసం రైతన్న ఎదురుచూపులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



ఒకవైపు వరి కోతలు ప్రారంభమై ధాన్యం కల్లాలకు చేరుతుండగా, మరోవైపు అకాల వర్షాల ముప్పు రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. పంట చేతికొచ్చిన వేళ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేయాలో, వర్షాల నుంచి ఎలా కాపాడుకోవాలో తెలియక అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పండించిన పంటకు మద్దతు ధర లభిస్తుందో లేదోనని, గిట్టుబాటు ధరకు ధాన్యం విక్రయించగలమో లేదోనని ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడులు, కూలీల ఖర్చులతో సతమతమవుతున్న రైతులకు కొనుగోళ్లలో జాప్యం మరింత భారంగా మారుతోంది. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.రైతులు ఇబ్బందులు పడుతున్నా కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అధికారులు వెంటనే స్పందించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కోరుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతుల నుంచి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

మర్రిగడ్డ లో పోలీసుల నాకాబంది

చందుర్తి: ప్రభాతవార్త



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు మర్రిగడ్డ ఎక్స్ రోడ్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం నాకాబంది నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న అనుమానిత వ్యక్తుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవడంలో భాగంగా నాకబంది నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్ లు మల్లేశం, రామస్వామి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడ వార్త

భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తలనీలాలు, కోడె మొక్కులతో పాటు అభిషేకాలు, అన్నపూజ, నిత్యకళ్యాణం, చండీహోమం, కుంకుమ పూజ, లింగార్చన నిర్వహించారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. డిఈఓ ప్రతాప నవీన్ కోడె చెక్‌పోస్ట్, దర్శన క్యూ లైన్లు, కోడెలు కట్టే ప్రదేశాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

బీసీ జర్నలిస్టుల జే ఏ సి జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని బీసీ జర్నలిస్టుల జే ఏ సి జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుంది త్వరగా అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వాలని కోరారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం చూపాలని లేని పక్షం లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నేతలు నరేష్, శ్రీనివాస్,వేణు ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పదవి విరమణ వేడుకలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



కండక్టర్ కే. మల్లేశం పదవీ విరమణ వేడుకలు సంగీత్ బాంక్వెట్ హాల్ లో ఘనంగా జరిగాయి. జిల్లా గిలీగీ కార్యదర్శి ఏవీఆర్ రెడ్డి, డిపో కార్యదర్శి జి. మనోహర్, అధ్యక్షులు ఎం. రమేష్, బోయిన్ పల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి తదితరులు హాజరై మల్లేశం సేవలను కొనియాడి ఘనంగా సత్కరించారు.

బి ఆర్ ఎస్ వైపు ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బి ఆర్ ఎస్ వైపు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను మళ్లీ రావాలని కోరుతున్నారని ఇది ప్రజల మార్పుకు సంకేతం అని తెలిపారు. రానున్న రోజుల్లో కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

మట్టిలో కలిసిపోయే దేహం మరొకరికి ఉపయోగపడాలన్నదే మా సంకల్పం

అవయవ దానంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి
మరణం తర్వాత మరొకరికి జీవితం ప్రసాదించే సే
రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన అరవింద్ కళ్యాణ్
ముత్తే చంద్రమోళి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలి
మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి ప్రభాతవార్త



మరణించిన తర్వాత మట్టిలో కలిసి పోయే మన అవయవాలు మరొకరికి ఉపయోగపడాలన్నదే మా సంకల్పమని, ఈ క్రమంలోనే తన జన్మదినాన్ని పురస్కరించుకుని తన భార్యతో కలిసి సదాశివ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేహదానం చేసేందుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామంలో సాయి ప్రగతి స్కూల్ కరెస్పాండెంట్ ముత్తే చంద్రమోళి కుమారుడు అరవింద్ కళ్యాణ్ (అభి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేశారు. సోమవారం అరవింద్ కళ్యాన్ 11వ రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన కుటుంబసభ్యను పరామర్శించి సదాశయ పౌండేషన్ ద్వారా నేత్రదాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవదానం, దేహదానంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని, అవయవదానం, దేహదానం అనేవి మరణం తర్వాత కూడా మరొకరికి జీవితాన్ని ప్రసాదించే మహోన్నతమైన సేవలని అన్నారు. దీనిపై సమాజంలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. . తన కుమారుడి నేత్రాలు దానం చేసిన చంద్రమోళి కుటుంబం తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. అవయదానం గురించి మాట్లాడటం ఎంత సులభమో, ఆచరణలో పెట్టడం అంత సులభం కాదన్నారు. ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా కుటుంబ సభ్యులు, బంధువులు, సమాజం ఏమనుకుంటుందోనన్న భయంతో అవయవదానం, దేహదానానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మూఢనమ్మకాలు, అపోహలు తొలగించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యరంగంలో నూతన పరిశోధనలు జరగాలన్నా, వైద్య విద్యార్థులు మెరుగైన వైద్య పరిజ్ఞానాన్ని పొందాలన్నా దేహదానం ఎంతో అవసరమని వివరించారు. మన శరీరం మరణం తర్వాత మట్టిలో కలిసిపోవడం కంటే, వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడితే ఎంతోమందికి మేలు జరుగుతుందన్నారు. అవయవదానం ద్వారా మరణించిన వ్యక్తి కూడా మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపగలడని పేర్కొన్నారు. సదాశివ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఫౌండేషన్ చేపట్టిన కార్యక్రమాలకు సహకరించామని, ఇకముందు కూడా అవగాహన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చంద్రమోళి కుటుంబం చూపిన మార్గంలో మరింతమంది ముందుకు వచ్చి అవయవదానం, దేహదానంపై స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకోవాలని, ఆ నిర్ణయం ఒక్క కుటుంబానికే పరిమితం కాకుండా సమాజంలో పెద్ద మార్పునకు నాంది కావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్, మేదరబోయిన కుమార్ యాదవ్, సర్పంచ్ మంథని చంటి, మాజీ సర్పంచ్ బుర్ర పద్మ శంకర్, దామెర శ్రీనివాస్, అసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ అంతిమ యాత్ర శోకసంద్రమైన మంథని

మంథని ప్రభాతవార్త:



మంథని ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ (47) అంతిమయాత్ర సోమవారం అశ్రు నయనాల మధ్య కొనసాగింది. అనారోగ్యంతో మృతి చెందిన ఆయన పార్థివదేహానికి మంథని పట్టణం నుండి గోదావరి తీరం వరకు జర్నలిస్టులు, బంధువులు, స్నేహితులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. రామ్ కుమార్ స్వగృహం నుండి ప్రారంభమైన అంతిమయాత్ర మంథని ప్రధాన వీధుల మీదుగా గోదావరి తీరం వరకు సాగింది. దారి పొడవునా "పెండ్యాల రామ్ కుమార్ అమర్ రహే" అంటూ నినాదాలు మార్మోగాయి. ఆయనను కడసారి చూసేందుకు వ్యాపార, వాణిజ్య, రాజకీయ ప్రముఖులు, వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రామ్ కుమార్ విద్యార్థి దశ నుంచే సామాజిక ఉద్యమాల్లో కీలకంగా పనిచేసి, సుదీర్ఘ కాలం పాటు మంథని కేంద్రంగా వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు. పేద ప్రజల గొంతుకగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారు. నిజాయితీ, నిర్భయ జర్నలిజానికి ఆయన నిలువెత్తు నిదర్శనం. ఆయన మృతి జర్నలిస్ట్ లోకానికి తీరని లోటని, ఆయన సేవలు మరువలేనివని పలువురు జర్నలిస్టులు కన్నీటి పర్యంతమయ్యారు. మంథని ప్రెస్ క్లబ్ తరపున ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోదావరి తీరంలో లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. ప్రెస్ క్లబ్ మంథని సభ్యులు, మంథని, రామగిరి, కమాన్ పూర్, ముత్తారం, పెద్దపల్లి, కరీంనగర్ మండలాల జర్నలిస్టులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని అశ్రు నివాళులు అర్పించారు.

ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి

ఇంటర్మీడియట్ విద్యాధికారిని దాసరి కల్పన

మంథని రూరల్ ప్రభాతవార్త:



కళాశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని పెద్దపెల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని దాసరి కల్పన అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాల పెంపకంపై అధ్యాపకులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం కచ్చితంగా ఎఫ్ఆర్ఎస్ లో నమోదు చేయాలని, ప్రతి ఒక్కరూ కళాశాలకు సకాలంలో హాజరయ్యాలా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. ఈనెల చివరిలోగా పాఠ్యాంశాలను పూర్తి చేసి డిసెంబర్ నుండి రివిజన్ ప్రారంభించాలని సూచించారు. కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పించిందని, యూనిఫాం నోటు పుస్తకాలు బ్యాగు షూలు , ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం కూడా అందిస్తున్నామన్నారు. డ్రాప్‌ఔట్ల సంఖ్య తగ్గించి ఎక్కువ మంది విద్యార్థులు తరగతిలో ఉండేలా చూడాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నిరంతరం మాట్లాడుతూ వారి ప్రగతిని అంచనా వేయాలన్నారు. ఆమె వెంట ప్రిన్సిపల్ భూక్య బాలోజీ, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు. ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి ఇంటర్మీడియట్ విద్యాధికారిని దాసరి కల్పన మంథని రూరల్ ప్రభాతవార్త:కళాశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని పెద్దపెల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని దాసరి కల్పన అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాల పెంపకంపై అధ్యాపకులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం కచ్చితంగా ఎఫ్ఆర్ఎస్ లో నమోదు చేయాలని, ప్రతి ఒక్కరూ కళాశాలకు సకాలంలో హాజరయ్యాలా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. ఈనెల చివరిలోగా పాఠ్యాంశాలను పూర్తి చేసి డిసెంబర్ నుండి రివిజన్ ప్రారంభించాలని సూచించారు. కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పించిందని, యూనిఫాం నోటు పుస్తకాలు బ్యాగు షూలు , ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం కూడా అందిస్తున్నామన్నారు. డ్రాప్‌ఔట్ల సంఖ్య తగ్గించి ఎక్కువ మంది విద్యార్థులు తరగతిలో ఉండేలా చూడాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నిరంతరం మాట్లాడుతూ వారి ప్రగతిని అంచనా వేయాలన్నారు. ఆమె వెంట ప్రిన్సిపల్ భూక్య బాలోజీ, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.



పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న అప్పాల ఐలయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల మరణించిన దాడి శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.నాగేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పొన్నం మధు గౌడ్ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన సందెల లింగయ్య, శ్రీధర్ల కొమురయ్య చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్, మేదరబోయిన కుమార్ యాదవ్, సర్పంచ్ మంథని చంటి, మాజీ సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్, కావర బోయిన భాస్కర్, రోడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, గద్దల శంకర్, అసం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సచ్చిదానంద స్వామిని ఎందుకు ఆహ్వానించారో జవాబు చెప్పాలే

ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కోట్ల రూపాయలు వృధా చేసిన మంత్రి
బిఆర్ఎస్ నాయకులు డిమాండ్



మంథని రూరల్ ప్రభాతవార్త

:పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిని మంథనికి ఎందుకు ఆహ్వానించారో ప్రజలకు మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం చెప్పాలని మంథని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పీఠాధిపతిని తీసుకువచ్చి ప్రవచనాలు చెప్పించడంతో ప్రజలకు జరిగిన మేలు ఏంటన్నారు. పీఠాధిపతి గణపతి సచ్చి దానంద స్వామిని మంత్రి శ్రీధర్ బాబు ఇంటి దోష నివారణకు పూజలు చేయించడానికి తీసుకువచ్చారే కానీ ప్రజల బాగుకు కోసం కాదని వారు ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలు ఐదు సార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అదే ధన్వాడలో గాని కాటారం మండల కేంద్రంలో ఒక్క బస్సు స్టాండ్ కట్టలేదని విమర్శించారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి ఐన రేవంత్ రెడ్డి ప్రతిసారి మా అధినేత కెసిఆర్ ని తిట్టటం మానుకోవాలని హితవు పలికారు. ఆనాడు ఎన్నికల సమయంలో అధికారం, పదవుల కోసం 420హమీలు ఇచ్చి వాటి అమలును మర్చిపోయారని, వారంటీ లేని గ్యారెంటీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత మీది కాదా అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ సుపరిపాలన అందించారని, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి రైతుబంధు, రైతుబీమాలాంటి పథకాలను పకడ్బందీగా అమలు చేసి చరిత్రలో నిలిచారని కొనియాడారు. పీఠాధిపతి రాకకోసం ఖర్చు చేసిన డబ్బులను పేద ప్రజల బాగు కోసం వినియోగిస్తే బాగుండేది కాదా అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, నాయకులు ఉప్పల తిరుపతి కుమార్, జంజర్ల శేఖర్, కాయితీ సమ్మయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి ఎఫ్‌పీఓలు దోహదపడాలి

ధర్మపురి, ప్రభాతవార్త:

ఎఫ్‌పీఓల ద్వారా రైతులు సంఘటితమై ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు మెరుగుపడతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ అన్నారు. జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఎఫ్‌పీఓ సభ్యుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంపుతో పాటు ఉపాధి అవకాశాల కల్పనకు ఎఫ్‌పీఓలు ఉపయోగపడాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా వ్యాపార కార్యకలాపాలు చేపట్టాలని ఈ సందర్భంగా చర్చించారు.అనంతరం సహకార సంఘం చైర్మన్ సొళ్ల నరేష్ మాట్లాడుతూ.. ఎఫ్‌పీఓలో 750 మంది రైతులు ఒక్కొక్కరు రూ.2 వేల చొప్పున మొత్తం రూ.15 లక్షల వాటా ధనం సమకూర్చారని తెలిపారు. దీనికి సమానంగా కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా మరో రూ.15 లక్షల సమాన వాటా నిధులు పొందేందుకు ప్రతిపాదనలు



సిద్ధం చేసినట్లు వివరించారు. మొత్తం రూ.30 లక్షల పెట్టుబడితో విత్తన శుద్ధి కేంద్రం, బియ్యం మిల్లు, చిరుధాన్యాల ప్రాసెసింగ్ కేంద్రాల్లో అనువైన యూనిట్‌ను ఎంపిక చేసి ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు మూల మోహన్ రెడ్డి,జిల్లా సహకార అధికారి కార్యాలయ అడాప్షన్ అధికారి అసద్, జిల్లా ఎఫ్‌పీఓ అధికారి మునీర్, పాలకవర్గం సభ్యులు, కార్యనిర్వహణ అధికారి సాగర్ రావు, రైతులు పాల్గొన్నారు.

షాడో రాజకీయాలతో కాంగ్రెస్ కు గండం

కవ్వం పల్లికి మంత్రి పదవి దూరం కావడానికి ఇదే కారణమా

తిమ్మాపూర్, ప్రభాత వార్త నవంబర్2:

మానకొండూరు నియోజకవర్గం లో షాడో ఎమ్మెల్యేగా చలామణి అవుతున్న వంగాల మురళీధర్ రెడ్డి ఆగడాలు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకుడు గన్నేరువరం కు చెందిన యువజన సంఘాల నాయకుడు శ్రీనాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ లో విలేకరుల సమావేశం నిర్వహించి పలు అవినీతి ఆరోపణలు చేశారు. అవినీతి పెరిగిపోయి, ఎమ్మెల్యే బంధువులు కొట్టే స్థాయికి చేరిపోయిందని అన్నారు. దాడి జరిగిన ఘటనపై వార్తలు రాస్తే రాసిన వారిపై సత్యాన్వేషణ పేరుతో వార్తలు రాయిస్తున్నారని, తప్పు చేయకుంటే నేరుగా విలేకరుల సమావేశం పెట్టి చెప్పాలని సవాళ్ చేశారు. పార్టీని భూస్థాపితం చేస్తున్నాడు మానకొండూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి దుష్టశక్తుల మారాడని, కార్యకర్తలకు ఎమ్మెల్యేకు దూరం పెంచుతూ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడని అన్నారు. తనకు నచ్చిన పని చేయని అధికారులైన, కార్యకర్తల నైనా ఎమ్మెల్యేకు దూరం చేసి రక్షసానందం పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎలా సంపాదిస్తున్నావు.. మురళీధర్ రెడ్డి అవినీతి చేయకపోతే అద్దెకు ఉన్న వెంటనే కోటి కి పైగా చెల్లించి ఏడాదిలో ఎలా కొనుగోలు చేశావని ప్రశ్నించాడు. ఇసుక దందాలు,



మట్టి దందాలు, రియల్ ఎస్టేట్ దంతాలు చేసి కోట్లు వెనకేస్తున్నారని ఆరోపించారు. ఎక్కడెక్కడ ముడుపులు తెస్తున్నావో అన్ని ఆధారాలు ఉన్నాయి అని చెప్పారు. నియోజకవర్గంలో ఆయన వేధింపులు తట్టుకోలేక అనేకమంది వ్యాపారులు వ్యాపారాలు బంద్చేశారని ఆరోపించారు. మురళీధర్ రెడ్డి ఆగడాలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న గుండ్లపల్లి రాజేందర్‌రెడ్డి కేసులో హైకోర్టు కండిషన్ బేలు ఇచ్చిందని, ఆ హైకోర్టు ఆర్డర్లను స్థానిక పోలీసులు పాటించలేదని, మురళీధర్ రెడ్డి వద్దకే పోలీసులు వెళ్లి సంతకాలు తీసుకున్నారని.. అతను ఎవరని ఇంత ప్రాధాన్యమిస్తున్నారని ప్రశ్నించారు. మంచి పేరు ఉన్న ఎమ్మెల్యే పేరు పాడుచేస్తూ బ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే కవంపల్లి తీరు మార్చుకోవాలని, ఆయనను పక్కన పెడితేనే నియోజకవర్గ మారుతుందని ఎమ్మెల్యేకు మంచి పేరు వస్తుందని చెప్పారు.

కన్నవాళ్లే కాదన్నారు.. కాలనీవాసులే అక్కున చేర్చుకున్నారు

అలుగునూర్‌లో అనాథగా మారిన వృద్ధురాలు

రోడ్డుపైకి చేరిన రాజేశ్వరి దీనగాథ

భర్త, కొడుకు మృతి.. పక్షవాతంతో మంచానికే పరిమితం

ఇల్లు అమ్ముకున్నా చివరకు నిలువ నీడ కరువు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :నవంబర్ 2

:కన్నవాళ్లు ఉన్నా అనాథగా మారిన ఓ అభాగ్య వృద్ధురాలి దీనగాథ కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ తమిళకాలనీలో వెలుగుచూసింది. కష్టకాలంలో ఆదుకోవాల్సిన బంధువులు, కుటుంబ సభ్యులు ముఖం చాటేయడంతో 65 ఏళ్ల నల్ల రాజేశ్వరి దిక్కుతోచని స్థితిలో కాలం వెళ్లదీస్తోంది.ఎనిమిదో డివిజన్ తమిళకాలనీకి చెందిన రాజేశ్వరి భర్త గతంలోనే మృతి చెందాడు. మేస్త్రీ పని చేస్తూ తల్లికి అండగా నిలిచిన ఒక్కగానొక్క కొడుకు కూడా ఏడాది క్రితం అనారోగ్యంతో కన్నుమూశాడు. కొడుకు మరణంతో ఆమె జీవితం ఒక్కసారిగా చీకటిమయమైంది.ఇల్లు అమ్ముకున్నా.. నిలువ నీడ కరువైంది!ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తనకున్న ఇంటిని బంధువులకు విక్రయించిన రాజేశ్వరి, తాను బతికున్నంతకాలం అదే ఇంట్లో ఉండేందుకు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు ఆమెను ఇంటి నుంచి ఖాళీ చేయించి తాళం వేయడంతో నిలువ నీడ లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు.కన్నకూతుళ్లే వదిలేశారు.. కాలనీవాసులే ఆదుకున్నారు!ఇటీవల పక్షవాతానికి గురైన రాజేశ్వరిని కన్నకూతుళ్లు సైతం రోడ్డుపై వదిలేసి వెళ్లిపోయారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా ఆమెకు కాలనీవాసులే భోజనం



అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. కన్నవాళ్లు పట్టించుకోకపోయినా, రక్తసంబంధం లేని కాలనీవాసులు ఆమెకు అండగా నిలవడం పలువురిని కలచివేస్తోంది.స్పందించిన కార్పొరేటర్ కాల్వ మల్లేశంవృద్ధురాలి దీనస్థితి తెలుసుకున్న ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం స్థానికుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. రాజేశ్వరికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఆస్తి ఉన్నంతవరకే బంధమా? అవసరం వచ్చినప్పుడు కన్నవాళ్లే కనికరం చూపకపోతే ఇక ఎవరిని ఆశ్రయించాలి? వృద్ధురాలికి తక్షణ ఆశ్రయం, వైద్య సహాయం, ఆహారం అందించడంతో పాటు ఆమె ఆస్తి విక్రయం, నివాస హక్కుల వ్యవహారంపై అధికారులు విచారణ చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపిస్తున్న కాలనీవాసులకు అభినందనలు.. రాజేశ్వరికి న్యాయం జరిగేనా? అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు!

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు క్రీడా పోటీలు

చిగురుమామిడి, ప్రభాత వార్త

:ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలుచిగురుమామిడి మండలంలో సోమవారం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా మండల



విద్యాశాఖాధికారి జయప్రద, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇర్షాద్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని,ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి ప్రత్యేక ఉపాధ్యాయులు,సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామ పరిధిలో ఉన్న ఉప్పుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేయించి, అక్షరాభ్యాసం ద్వారా విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశెట్టి వీరేశం, ఉపసర్పంచ్ గజ్జి రమా తిరుపతి, గ్రామ కార్యదర్శి తిరుపతి, అంగన్‌వాడీ టీచర్ సుహాసిని, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

రాజారం యువకుడి మృతిపై వైద్య ఆరోగ్య శాఖ విచారణ



ధర్మపురి, ప్రభాతవార్త:

రాజారం గ్రామానికి చెందిన వేముల వినీత్ మృతికి గల కారణాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు విచారణ చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్య చికిత్సకు సంబంధించిన వివరాలు సేకరించారు.ఇందులో భాగంగా మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు స్థానిక వైద్యుడిని, లక్ష్మీనరసింహా ఆసుపత్రి వైద్యుడిని కలిసి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన వైద్య రికార్డులు సేకరించి, మరణానికి గల కారణాలపై సమగ్ర నివేదికను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సమర్పించడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కాగా వినీత్ ఆగస్టు 28న మృతి చెందారు.

తిమ్మాపూర్ ను కరువు మండలంగా ప్రకటించాలని బీఆర్ ఎస్ వినతి.



తిమ్మాపూర్,ప్రభాత వార్త నవంబర్2:

తిమ్మాపూర్ మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చాలని బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఓవైపు పంటలు ఎండుతున్న కూడా ప్రభుత్వం కరువు జాబితాలో చేర్చకపోవడంతో స్థానిక రైతులు ఇబ్బందులకు గురయ్యా అవకాశం ఉందని పేర్కొన్నారు. కరువు జాబితా మండలాలుగా చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మండల నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

ప్రజావాణిలో అర్జీల స్వీకరణ.. అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి ప్రజావాణి నిర్వహించి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ధర్మారం మండలం కొత్తూరుకు చెందిన జోగుల లచ్చయ్య సర్వే నంబర్ 429లో ఉన్న 7 గుంటల భూమికి పట్టాదారు హక్కులు కల్పించాలని కోరగా, ధర్మారం తహసీల్దార్‌కు సూచనలు పంపారు. తారుపల్లి గ్రామానికి చెందిన జాసోదపు లక్ష్మి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరగా, పీడీ హౌసింగ్ విభాగం పరిశీలనకు పంపించారు. డిగ్రీ పూర్తి చేసిన దివ్యాంగుడైన నాగారం గ్రామవాసి గాజుల ప్రశాంత్ ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగం కల్పించాలని విన్నవించగా, వారధి సొసైటీ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని



సూచించారు. గోదావరిఖని 18 ఇంక్లైన్ కాలనీకి చెందిన గంట నరసమ్మ తమ కుటుంబానికి గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని కోరగా, రామగుండం ఎంపీడీవోకు పంపించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఏ దరఖాస్తునూ అనవసరంగా పెండింగ్‌లో ఉంచరాదని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భావితరాలకు చరిత్రను అందించాలి..

వారసత్వ సంపదను కాపాడాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సీతమ్మలోద్ది చారిత్రక ప్రాంతంలోని విశేషాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలని, పురాతన ఆనవాళ్లను పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈ ప్రాంతంలో నిర్వహించిన హెరిటేజ్ ట్రెక్కింగ్ కార్యక్రమంలో 560 మందికి పైగా ట్రెక్కర్లు, చిన్నారులు పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సీతమ్మ లోద్ది గుహలో లభించిన దాదాపు 10,000 సంవత్సరాల క్రితం నాటి శాడిల్ క్వెర్న్ అనే గ్రైండింగ్ పరికరాన్ని పెద్దపల్లి కలెక్టరేట్ పురావస్తు మ్యూజియంలో భద్రపరిచారు. డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి దాని చారిత్రక ప్రాధాన్యతను కలెక్టర్‌కు వివరించారు. ప్రాచీన కాలంలో ధాన్యాలు, మొక్కల భాగాలు, వేర్లు, ఖనిజ వర్ణద్రవ్యాలను నూరేందుకు ఈ పరికరాన్ని వినియోగించేవారని తెలిపారు. పెద్ద బండరాయిపై మరో చిన్న రాయిని రుద్ది పదార్థాలను పొడిగా చేసుకునేవారని వివరించారు. గుహలో ఇటువంటి పరికరాలు లభించడం ద్వారా అప్పటి ప్రజల ఆహారపు అలవాట్లు, జీవనశైలి,



కళలు, సాంకేతిక పరిజ్ఞానంపై విలువైన సమాచారం లభిస్తుందని పేర్కొన్నారు. సీతమ్మలోద్ది చారిత్రక విశేషాలను పుస్తక రూపంలో అందించేందుకు రూపొందించిన హెరిటేజ్ టేబుల్ బుక్ బృందాన్ని కలెక్టర్ అభినందించారు. ట్రెక్కింగ్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అంతర్జాతీయ పర్వతారోహకుడు లెంకల మహిపాల్ రెడ్డి, పుస్తక రూపకల్పనలో కృషి చేసిన అనిల్‌ను ప్రశంసించారు. వారసత్వ సంపద పరిరక్షణ, పర్యాటక ప్రోత్సాహం, యువతలో చరిత్రపై ఆసక్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు.

టీజీఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి : కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త జగిత్యాల జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి టీజీఐపాస్ ద్వారా అందిన దరఖాస్తులు, మంజూరు చేసిన అనుమతులు, పెండింగ్‌లో ఉన్న అంశాలపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత సమావేశం నుంచి ఇప్పటి వరకు పరిశ్రమల స్థాపన అనుమతుల కోసం టీజీఐపాస్ ద్వారా అందిన దరఖాస్తులను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖా స్తులను సంబంధిత అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని, నిర్దేశిత గడువులోగా అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు.పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు సకాలంలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.అదేవిధంగా, ప్రభు త్వం అమలు చేస్తున్న టీఫ్రైడ్ పథకం కింద షె డ్యూల్డ్ కులాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.37.33 లక్షల పెట్టుబడి రాయితీని మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రోత్సా హకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబం ధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. మధులత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ శ్రీ అనిల్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్, ప్రాంతీయ రవాణా అధికారి శ్రీ సమ్దాని మహమ్మ ద్, జిల్లా స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ అధికారి సుజాత, ఎన్ఫీడీ సీఎల్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న బీజేపీ నిరాహార దీక్ష

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని నిరసిస్తూ ఈ నెల 16న బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, శిథిలావస్థకు చేరిన కొత్త బస్టాండ్ స్థానంలో నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. పాత బస్టాండ్, డిపో, ఆరపేట ప్రాంతాల్లో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని కోరారు. అలాగే పట్టణంలోని అన్ని వార్డుల్లో దెబ్బతిన్న సీసీ రోడ్లను పునర్నిర్మించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 16న నిర్వహించే నిరాహార దీక్షకు ప్రజలు, పార్టీ

నూతన సమీకృత మార్కెట్ నిర్మించి అందుబాటులోకి తేవాలి : బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్

నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు జూంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు గుంటుక హనుమాన్లు, ఐటీ సెల్ కన్వీనర్ పాసికంటి శ్రీనివాస్, తిరుసుల అర్జున్, కలాలి రాజారెడ్డి, అంబల జగన్మోహన్, పారుపల్లి గంగాధర్, సాంస్కృతిక కళల శాఖ ఇన్‌చార్జి శంబోజి శ్రీధర్, శంకు అశోక్, యువ మోర్చా అధ్యక్షుడు గోపనవేని రమేష్ యాదవ్, గుండు మోహన్, శంభోజి వివేక్, గుండవేని శేఖర్, మొగిలిపాక హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





షాడో రాజకీయాలతో కాంగ్రెస్‌కు గండం!

కవ్వంపల్లికి మంత్రి పదవి దూరం కావడానికి ఇదే కారణమా?

తిమ్మాపూర్, ప్రభాత వార్త నవంబర్2: మానకొండూరు నియోజకవర్గం లో షాడో ఎమ్మెల్యేగా చలామణి అవుతున్న వంగాల మురళీధర్ రెడ్డి ఆగడాలు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకుడు గన్నేరువరం కు చెందిన యువజన సంఘాల నాయకుడు శ్రీనాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ లో విలేకరుల సమావేశం నిర్వహించి పలు అవినీతి ఆరోపణలు చేశారు. అవినీతి పెరిగిపోయి, ఎమ్మెల్యే బంధువులు కొట్టే స్థాయికి చేరిపోయిందని అన్నారు. దాడి జరిగిన ఘటనపై వార్తలు రాస్తే రాసిన వారిపై సత్యాన్వేషణ పేరుతో వార్తలు రాయిస్తున్నారని, తప్పు చేయకుంటే నేరుగా విలేకరుల సమావేశం పెట్టి చెప్పాలని సవాళ్ చేశారు. పార్టీని భూస్థాపితం చేస్తున్నాడు మానకొండూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి దుష్టశక్తుల మారాడని, కార్యకర్తలకు ఎమ్మెల్యేకు దూరం పెంచుతూ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడని అన్నారు. తనకు నచ్చిన పని చేయని అధికారులైన, కార్యకర్తల నైనా ఎమ్మెల్యేకు దూరం చేసి రక్షసానందం పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

ఎలా సంపాదిస్తున్నావు..

మురళీధర్ రెడ్డి అవినీతి చేయకపోతే అద్దెకు ఉన్న వెంటనే కోటి కి పైగా చెల్లించి ఏడాదిలో ఎలా కొనుగోలు చేశావని ప్రశ్నించాడు. ఇసుక దందాలు, మట్టి దందాలు, రియల్ ఎస్టేట్ దంతాలు చేసి కోట్లు వెనకేస్తున్నారని ఆరోపించారు. ఎక్కడెక్కడ ముడుపు లు తెస్తున్నావో అన్ని ఆధారాలు ఉన్నాయి అని చెప్పారు. నియోజ కవర్గంలో ఆయన వేధింపులు తట్టుకోలేక అనేకమంది వ్యాపారులు వ్యాపారాలు బంద్చేశారని ఆరోపించారు. మురళీధర్ రెడ్డి ఆగడాలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న గుండ్లపల్లి రాజేందర్‌రెడ్డి కేసులో హైకోర్టు కండిషన్ బేలు ఇచ్చిందని, ఆ హైకోర్టు ఆర్డర్లను స్థానిక పోలీసులు పాటించలేదని, మురళీధర్ రెడ్డి వద్దకే పోలీసులు వెళ్లి సంతకాలు తీసుకున్నారని.. అతను ఎవరని ఇంత ప్రాధాన్యమిస్తున్నారని ప్రశ్నించారు. మంచి పేరు ఉన్న ఎమ్మెల్యే పేరు పాడుచేస్తూ బ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే కవంపల్లి తీరు మార్చుకోవాలని, ఆయనను పక్కన పెడితేనే నియోజకవర్గ మారుతుందని ఎమ్మెల్యేకు మంచి పేరు వస్తుందని చెప్పారు.

పొగాకు రహిత జిల్లాగా జగిత్యాల

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.సుజాత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాను పొగాకు రహితంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా చర్యలు ముమ్మరం చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.సుజాత తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ కన్వర్జెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిగరెట్లు,ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం కఠిన అమలు,పొగాకు ఉత్పత్తుల నివారణపై సుదీర్ఘంగా చర్చించారు. కలెక్టర్ ఆమోదం,ఎస్పీ సమన్వయంతో బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జరిమానాలు విధించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని అన్ని పాఠశాలలు,కళాశాలలను 100 శాతం పొగాకు రహిత విద్యాసంస్థలుగా తీర్చిదిద్దుతామని, విద్యాసంస్థల కాంపౌండ్ గోడ నుండి 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు స్పష్టం చేశారు.ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాబోయే 60 రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రింట్,ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు స్థానిక కళాజాతాల ద్వారా పొగాకు వల్ల కలిగే క్యాన్సర్,గుండె, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రమాదాలపై చైతన్యం తెస్తామన్నారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సబ్ సెంటర్లు,బస్తీ దవాఖానాల్లో ప్రచార పత్రాల ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు,విద్య,పోలీస్ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



రైతులకు అండగా సహకార సంఘం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని రైతులకు వరి ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.సోమవారం సంఘ అధ్యక్షుడు ఊట్కూరు వెంకటరమణారెడ్డి అధ్యక్షతన పోత్తూరు,ముస్కాన్ పేట,జంగం రెడ్డిపల్లె,వెంకట్రావుపల్లె,సోమారంపేట,రేపాక గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా సూచించారు.ధాన్యం విక్రయాల సమయంలో రైతులకు అవసరమైన సహకారం అందించాలని,కొనుగోలు ప్రక్రియ సజావుగా



సాగేందుకు సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల ప్రారంభంతో ఆయా గ్రామాల రైతులకు ధాన్యం విక్రయించేందుకు స్థానికంగా సౌకర్యం కలగనుంది.ఈ కార్యక్రమంల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు,ప్యాక్స్ ఉపాధ్యక్షుడు యాస తిరుపతి,సబ ్యులు,ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

కొండాపూర్ లో నిత్య అన్నదాన కేంద్రం ప్రారంభం

ముస్తాబాద్ ప్రభాత వార్త:



గూడెం చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఇదుగురాల సురేష్ సోమవారం కొండాపూర్ గ్రామములో నిత్య అన్నదాన కేంద్రంను ప్రారంభించడం జరిగింది.మానవ సేవయే మాధవ సేవ అనే సంకల్పముతో ఆకలితో వున్న ప్రతి ఒక్కరికీ భోజనం అందించాలనే ఉద్దేశ్యముతో నడుస్తున్న సంస్థను అభిందించడం జరిగింది.చేయూత స్వచ్ఛంద సంస్థకు దర్ర రమేష్,ధర్ర దేవరాజు లు సంస్థ కార్యాలయముకు 15 కుర్చీలు ఇవ్వడం జరిగింది.అనంతరం వారిని సన్మానించారు.ఈ కార్యక్రమములో కొండాపూర్ గ్రామసర్పంచ్ మహిపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంతరాజు,చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి పెద్దూరి శ్రావణ్ కుమార్,కార్యదర్శి మడిగే ప్రవీణ్,మార్వాడి గంగరాజు,మర్వాడి సుదర్శన్,నిమ్మ దేవిరెడ్డి,బొందుగుల దేవిరెడ్డి,ఐతం ప్రశాంత్ నందం,మంద బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి.



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెస్జేపీసీ నాయకులు తంగళ్లపల్లి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.010 హెడ్ ఆకౌంట్, సిపిఎస్,డిఎ బకాయిలు,జీవో 317,ప్రమోషన్లు,హెల్త్ కార్డులు తదితర 9 డిమాండ్లను ప్రభుత్వానికి నివేదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెజుగం సురేష్,వేముల మురళి,గొల్లపల్లి శ్రీనివాస్,గాజుల హరీష్,బండి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరుట్ల మహేష్ రెడ్డి ఆధ్వర్యములో అవునూ ర్,చికొడ్,మద్ధికుంట,మోహిన్ కుంట గ్రామాల్లో



సోమవారం ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సంద ర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ వరిధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ సడిమెల బాలయ్య,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్లు,ఏఎంసీ డైరెక్టర్ లు,మహిళా సంఘాల నాయకురాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఐకేపీ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రజల నుంచి 165 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు.సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 06 దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 06 దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఐడీఓసీ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ అందజేత

9 మందికి రూ.2,50,000 చొప్పున బాండ్లను పంపిణీ చేసిన

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



: ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం అందజేశారు.జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 9 మంది కులాంతర వివాహం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షేమ శాఖ నుంచి ఒక్కో జంటకు మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్డ్ బాండ్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

యూత్ టూరిజం క్లబ్ సింగింగ్ పోటీలో మండేపల్లి విద్యార్థినికి ప్రశంసా పత్రం

..కలెక్టర్ గరిమా అగ్రవాల్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



యూత్ టూరిజం క్లబ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సింగింగ్ కాంపిటీషన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రశంసా పత్రాలను అందించారు.ఈ పోటీలో ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రం అందుకున్న మండేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని శ్రీనికను పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేముల మురళి, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష ్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు . పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

జిల్లా పర్యాటక, చారిత్రక ఖ్యాతిని మరింత చాటాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లాలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాల ఖ్యాతిని రీల్స్, వీడియోల ద్వారా మరింత చాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ వద్ద ఉన్న ఫారెస్ట్ అర్బన్ పార్క్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో ఉన్న వీ టీ ఏ డీ ఏ పార్క్, నాంపల్లి గుట్ట కు సంబంధించిన ఉత్తమ రీల్స్, వీడియోలు రూపొందించి, ఎక్కువ వ్యూస్ వచ్చిన వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నగదు బహుమతులు అందజేసి అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాల ఖ్యాతిని సోషల్ మీడియా, వివిధ వేదికల ద్వారా ఆయా ప్రాంతాల విశేషాలు అందరికీ తెలిసేలా సృజనాత్మకంగా రీల్స్ రూపొందించాలని సూచించారు. మొదటి బహుమతి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల సిరిసిల్లకు చెందిన ఎం ప్రణవి అండ్ టీంకు రూ.15 వేలు, రెండో బహుమతి సిరిసిల్లకు చెందిన మిట్టపెల్లి రాకేష్ కు రూ.10వేలు, మూడో బహుమతి బోయినపల్లి మండలం దుండ్రపల్లికి చెందిన కడకుంట్ల రాకేష్ కు రూ. ఐదు వేల నగదు బహుమతి జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్టల్ బేగం, డీటీసీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ లో ఉత్తమ ప్రతిభ చూపాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షి ంచారు. ఈ నెల 12 వ తేదీ నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయిలో జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్లో రాష్ట్రం తరఫున జిల్లా నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన గూడెపు వంశిక పాల్గొననున్నది తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వంశిక కు స్పోర్ట్స్ కిట్, సామగ్రి అందజేసి అభినందించారు. నిత్యం సాధన చేయాలని, మంచి ప్రతిభ చూపి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాసు తదితరులు పాల్గొన్నారు.